ong-7_ong-7.qxd 2/9/2026 12:45 AM Page 1






64వ వార్డు వెంకన్నపాలెంలో శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవములు సందర్భంగా వైయస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి, 64వ వార్డు అధ్యక్షులు ధర్మాల శ్రీను

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26

### రాష్ట్ర టిఎన్టియుసి అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజుకి

## వినతి పత్రం అందజేసిన టిఎన్టియుసి నాయకులు

అగనంపూడి ప్రభాతవార్త



విశాఖ టిడిపి కార్యాలయంలో రాష్ట్ర బిల్లింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు నీ రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహన్ కుమార్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా టిఎన్టియుసి నాయకులు కలిసి ఏడు సంవత్సరాల నుండి మేడే ఉత్సవాలు నిర్వహించడం లేదు శ్రమశక్తి అవార్డ్స్ కూడా ఇవ్వటం లేదు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని గుర్తించలేదు ఇప్పటికైనా కుటమి ప్రాంతంలో శ్రమశక్తి అవార్డులు ఇవ్వాలని, విశాఖ స్టీల్ సిటీ ఆర్టీసీ డిపో స్టీల్ ప్లాంటు స్థలంలోనే నడవాలని, విశాఖపట్నం వచ్చే కొత్త సంస్థల్లో స్థానికులకే ఉద్యోగాలు స్థానిక ఎంప్లాయిమెంట్ ద్వారా కల్పించాలని విశాఖపట్నం జిల్లా టిఎన్టియుసి నాయకులకి నామినేటెడ్ పోస్టులు ప్రభుత్వం కల్పించుటకు తగు చర్యలు తీసుకోవాలినని వినత పత్రం ఇవ్వడం జరిగినది. రఘురామరాజు మాట్లాడుతూ మీరు ఇచ్చిన వినత పత్రంలో సమస్యలను టిడిపి అధిష్టానం కి తీసుకువెళ్తానని అన్నారు. టిఎన్టియుసి నాయకులు కొర్రాయి నాగార్జున బలిరెడ్డి సత్యనారాయణ పంచదారల ఉగ్రం శీరంశెట్టి బాబ్జి నాగోతి శివాజీ ఎం కృష్ణ ఉప్పల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మోడీ.. రాష్ట్రంలో చంద్రబాబు..!

- వీరిద్దరి కలయికతో దూసుకుపోనున్న ఏపీ..
- కేంద్ర బడ్జెట్ ద్వారా ఏపీకి మరిన్ని నిధులు ..
- బడ్జెట్ సారాంశాన్ని అందరికీ అర్థమయ్యేలా వివరించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్




**విశాఖపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

కేంద్ర బడ్జెట్ సారాంశాన్ని సాధారణంగా పార్లమెంట్లో ఆంగ్లంలో వివరిస్తుంటారు. అయితే ఆ బడ్జెట్ ప్రధాన అంశాల్ని అందరికీ అర్థమయ్యేలా వివరించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం మద్దిలపాలెం వద్ద గల కాకతీయ కన్వెన్షన్ సెంటర్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బడ్జెట్ అనే విషయం అందరికీ అర్థమయ్యేలా కేంద్రమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలు ఆనందంగా ఉండాలన్నా, ఒక సామాన్యుడు సుఖంగా జీవించాలన్నా, ప్రపంచ ము ఖచిత్రంలో భారత దేశాన్ని ముందంజలో నిలబెట్టాలంటే ఏం చేయాలనే అంశాల్ని పరిగణలోకి తీసుకుని ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. సామాన్యులు మొదలు వ్యాపారస్తుల వరకూ ఉపయోగపడేలా, వారి జీవ నమనుగడను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందన్నారు. బీమా, ఆరోగ్య బీమా, జీవితబీమాను జీరో చేశారని, వస్తువుల ధరలు తగ్గించడం వల్ల ప్రజలకు భారం తగ్గుతుందనే ఉద్దేశంతో అనేక వస్తువులపై భారం తగ్గించారని మంత్రి పేర్కొన్నారు. గతం కంటే నిరుద్యోగం ఇప్పుడు 3శాతం తగ్గిందన్నారు. డిఫెన్స్ బడ్జెట్ను 21 శాతం పెంచారని, తద్వారా కొనుగోలు చేసే పరికరాల్లో 75శాతం స్వదేశంలోనే కొనుగోలు చేయాలనేది కేంద్ర ప్రభుత్వం ప్రధాన సూచి కఅన్నారు. మన దేశం నుంచి రూ.25 వేల కోట్ల డిఫెన్స్ పరికరాల్ని ఎగుమతి చేస్తున్నట్టు తెలిపారు.రైల్వేలో కూడా 10శాతం బడ్జెట్ను పెంచారని, 7 హైస్పీడ్ రైల్వే కారిడార్లను ఏర్పాటు చేయబోతున్నారని, అందులో ఏపీ కూడా ఉందన్నారు. ఖిఉపాధిఖికి రూ.10వేల కోట్ల అదనం ఉపాధి హామీ చట్టానికి వీబీ జీరాంజీగా మార్చి, అదనంగా మారో రూ.10 వేల కోట్లను పెంచారని పెమ్మసాని చెప్పారు. తద్వారా దేశ, రాష్ట్రాల గతిని మార్చవచ్చని, అదే విధంగా హెల్త్ అండ్ రూరల్ డెవలెప్మెంట్ విభాగానికి కూడా బడ్జెట్ను పెంచారన్నారు. వైఎస్ జగన్ హయాం లో 90కి పైగా ప్రభుత్వ పథకాలు మరుగున పడ్డాయని ఆరోపించారు. జగన్ అర్థాంతరంగా వదిలేసిన. అనేక పథకాలకు సంబంధించిన వడ్డీల్ని చెల్లించి మరీ అయా పథకాల్ని కూటమి ప్రభుత్వం తిరిగి అమల్లోకి తీసుకు రాగలిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ బడ్జెట్‌లో బయో ఫార్మాను కూడా తీసుకు వచ్చామని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆటో డిసీజెస్ వస్తున్నాయని, అలాంటి వ్యాధులకు పరిష్కారంగా త్వరితగతిన మెడిసిన్ అందుబాట్లోకి వచ్చేలా సహకరిస్తుందన్నారు అని పేర్కొన్నారు.ప్రధాని అందులో భాగంగానే ఎంఎస్ఎంఈలకు రూ.10 వేల మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు (కూటమి) కృషి వల్లకోట్లు కేటాయించినట్టు మంత్రి తెలిపారు. మహిళల ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రరశురామరాజు, పార్టీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ వెంగమాంబ శ్రీనివాస్, బీజేపీ ఏపీ కోశాధికారి ఎం.నాగేంద్ర, ఎన్. విజయనంద, బీజేపీ ఏపీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

# ఉక్కు నిర్వాసితుల ప్రజా గర్జన

- త్యాగాలు మావి.. లాభాలు మీవా?
- ఆర్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఎకరం భూమి ఇవ్వాలి
- నెలవారీ భృతి రూ. 25 వేలు చెల్లించాలని డిమాండ్
- గాజువాక లంకా మైదానంలో వేలాది మంది ఉక్కు నిర్వాసితులతో భారీ బహిరంగ సభ



**గాజువాక, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**

విశాఖ ఉక్కు కర్మాగారం కోసం భూములిచ్చిన నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆదివారం గాజువాకలోని లంక మైదానంలో ఖివిశాఖ ఉక్కు నిర్వాసితుల ప్రజా గర్జనఖి భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఉక్కు నిర్వాసితుల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు సుమారు 5,000 మంది బాధితులు తరలివచ్చారు. దశాబ్దాలు గడుస్తున్నా తమకు రావాల్సిన న్యాయమైన హక్కులు లభించడం లేదని, త్యాగాలకు తగిన ప్రతిఫలం దక్కడం లేదని బాధితులు నినదించారు.ఐక్యంగా ఉంటేనే న్యాయం...సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి. గోపాల్ గౌడ మాట్లాడుతూ, భూములిచ్చిన నిర్వాసితులకు అన్యాయం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధితులంతా ఐక్యంగా పోరాడితేనే ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురాగలమని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ, కర్మాగారం కోసం సర్వం ధారపోసిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి అల్టిమేటం.....ఈ సందర్భంగా విశాఖ ఉక్కు ఐక్య సంఘం అధ్యక్షులు పితాని భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి ఉమ్మడి అప్పారావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. వన్ టైమ్ సెటిల్మెంట్ కింద ప్రతి ఆర్‌కార్డుదారునికి న్యాయం చేయాలని, లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. నిర్వాసితుల ప్రధాన డిమాండ్లు.....ప్లాంట్ అవసరాలకు పోగా మిగిలిన భూమిలో ప్రతి ఆర్‌కార్డు నిర్వాసిత కుటుంబానికి ఒక్క ఎకరం చొప్పున ఇవ్వాలి. భూమి పంపిణీ ప్రక్రియ పూర్తయ్యే వరకు నెలకు రూ. 25,000 చొప్పున జీవన భృతి చెల్లించాలి. నిలిపివేసిన పర్మినెంట్ రిక్రూట్‌మెంట్‌ను పునరుద్ధరించాలి కాంట్రాక్టు కార్మికుల తొలగింపును ఆపాలి. ఈ కార్యక్రమంలో నేతలు శీర సంజీవ, గల్లా రామకృష్ణ, పరంధామయ్య సహా పలువురు జాతీయ స్థాయి వక్తలు, రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొని నిర్వాసితుల పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా బ్రాండిక్స్ వారి 147వ ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం

- బ్రాండిక్స్ ఆధ్వర్యంలో విజయవంతంగా 147 వైద్య శిబిరం
- 583మందికి కంటి పరీక్షలు; 45 మందికి కంటి శస్త్ర చికిత్సలు
- 478 మందికి కంటి అద్దాలు; 170 మందికి మందుల పంపిణీ

*విశాఖపట్నం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త*



చిన్నారులతో సహా అందరికీ కంటి చూపు సమస్యలపై అవగాహన గ్రామీణ ప్రజలు కంటి చూపు సమస్యలను అధిగమించాలనే లక్ష్యంతో బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ కార్పొరేట్ సామాజిక బాధ్యతా కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటి వరకూ నిర్వహించిన 147 ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా వేలాది మంది కంటి చూపు సమస్యలను అధిగమించగలిగారు. 147వ ఉచిత కంటి వైద్య శిబిరానికి 583 మందికి శంకర్ న్యీ ఫౌండేషన్ ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు చేసారు. పరీక్షల అనంతరం కంటి అద్దాలు అవసరమైన 478 మందికి శిబిరం వద్ద కంటి అద్దాలు తయారు చేయించి అదే రోజున పంపిణీ చేసారు. 170మందికి కంటి సంరక్షణ కోసం



మందులు ఇచ్చారు. శిబిరానికి హాజరైన చిన్నారులతో సహా అందరికి నిపుణులచే కంటి సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగించడం జరిగింది. శిబిరంలో నిర్వహించిన పరీక్షల్లో గుర్తించిన 45మందిని కేటరాక్ట్ ఇతర ఆపరేషన్లు కోసం బస్సుల్లో విశాఖలోని శంకర్ ఐ ఫౌండేషన్ ఆసుపత్రికి తీసుకెళ్ళి శస్త్ర చికిత్సలు చేయించడం జరిగింది. శిబిరానికి వచ్చిన వారందరికీ మజ్జిగ, ఫలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ శిబిరంలో బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ భారతీయ భాగస్వామి దొరస్వామి, సిబ్బంది, వైద్య నిపుణులు, శంకర్ ఐ ఫౌండేషన్ బృందం పాల్గొన్నారు.

### బీచ్ పరిశుభ్రత,సైక్లోథాన్‌తో ముగిసిన

## "శిఖర్ సే సాగర్ తక్"

- విశాఖ నగర స్వచ్ఛతకు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారం స్ఫూర్తిదాయకం
- జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య

8..లో




# అభివృద్ధి పనుల జాతర

- శంకుస్థాపన చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే రాజు
- రూ.2.60 కోట్లతో లచ్చన్నపాలెం కుసురుపూడి రోడ్డు పనులు ప్రారంభం
- మండలంలో 47 అంతర్గత రహదారుల కోసం రూ.4.94 కోట్లు మంజూరు



**మాకవరపాలెం, ప్రభాతవార్త**

మండలంలోని లచ్చన్నపాలెం గ్రామం వద్ద ఆదివారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు కలిసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సుమారు రూ.2.60 కోట్ల వ్యయంతో మాకవరపాలెం మండలం రోలుగుంట మండలం లో చేపట్టనున్న 8 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధికి వీరు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో స్పీకర్ గారు మాట్లాడుతూ, ఈ రోడ్డు నిర్మాణం వల్ల మాకవరపాలెం మరియు రోలుగుంట మండలాల మధ్య అనుసంధానం పెరుగుతుందని, రోలుగుంట వాసులు నర్సీపట్నం వెళ్లకుండానే కుసుర్లపూడి మీదుగా అనకాపల్లి, విశాఖపట్నం వెళ్లేందుకు ఈ మార్గం ఎంతో సులభతరమవుతుందని తెలిపారు. ఈ 8 కిలోమీటర్ల రోడ్డులో చెరి 4 కిలోమీటర్లు నర్సీపట్నం మరియు చోడవరం నియోజకవర్గాల పరిధిలోకి వస్తాయని ఆయన వివరించారు. వీటితో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో 47 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.4.94 కోట్లు, రాచపల్లి జంక్షన్ నుండి కైలాసపట్నం వరకు 7.77 కిలోమీటర్ల రోడ్డు కోసం రూ.4.60 కోట్లు, మరియు గిడుతూరు నుండి రాజుపేట వరకు 9.60 కిలోమీటర్ల రోడ్డు కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరైనట్లు స్పీకర్ వెల్లడించారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కొత్తకోట నుండి పాపంపాలెం వరకు 4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.1.23 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామాల



పరిశుభ్రత కోసం ఖిస్వచ్ఛ రథాన్నిఖి ప్రారంభించి దాని ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా మాకవరపాలెం జూనియర్ కాలేజీ అభివృద్ధి కోసం నారాయణరాజుపేట కాలేజీ పూర్వ విద్యార్థులు అందజేసిన రూ.30 వేల విరాళాన్ని అందుకుని వారిని అభినందించారు. ఈ సందర్భంగా 41,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మాకవరపాలెం మండలం మురళీకృష్ణ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, అల్లు నాయుడు, రాంబాబు, రాముతో పాటు పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ong-8_ong-8.qxd 2/9/2026 12:45 AM Page 1



## కేంద్రమంత్రి పెమ్మసానికి వినతి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త**

కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రివర్యులు, శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ గారిని కలిసి సామాజిక సమస్యల గురించి వినతి పత్రం అందజేసిన రూపాకుల రవికుమార్, కన్వీనర్ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం ఆంధ్ర ప్రదేశ్, మరియు పద్మనాభం మండలం బిజెపి ఉపాధ్యక్షులు మచ్చ సోమేశ్వరరావు. మహారాణిపేట బిజెపి మండల అధ్యక్షులు దేవర చంద్రశేఖర రావు.

## ఘనంగా శ్రీ దుర్గాలమ్మ వారి రాటోత్సవం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త**

పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ వారి వార్షిక జాతరోత్సవాలు ఈ నెల 8నుండి 16వ తేదీ వరకూ నేత్ర పర్వంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శేఖర్ బాబు తెలిపారు. ఈ నెల 15న మహాశివరాత్రి వేడుకలు, 16న వార్షికజాతర వేడుకగా జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాల నేపథ్యంలో ఆదివారం సందర్భంగా ఉదయం 9.10గంటలకు దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి పైలా శేఖర్ బాబు రాటమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చైర్మన్ మరియు దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్ విల్లూరు భాస్కరరావు, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ బుచ్చ రాముదెడ్డి , 35వ వార్డు జనసేన అధ్యక్షులు లంక త్రినాద్, వార్డు బిజెపి అధ్యక్షులు చిన్నారావు జనసేన సీనియర్ నాయకులు కడవల రఘు ,మాజీ ట్రస్టు బోర్డ్ సభ్యులు బత్తి మంగరాజు తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా హాఫ్ సారీ (గోదావరి చీర) కార్యక్రమం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త**

శ్రీ పెంగంటి వారి రజస్వల ఆహ్వానం మేరకు వారి కుమార్తె చి గోవర్ధని యొక్క హాఫ్ సారీ (గోదావరి చీర) కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ బూడి ముత్యాల నాయుడు హాజరై చిన్నారిని ఆశీర్వదించి అమూల్యమైన ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ శ్రీ వేచలపు దొరబాబు, వర్రీ షణ్ముఖరావు, గ్రామ యువత, యువకులు, యువతులు, అలాగే గ్రామ వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లంకవానిపాలెం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంలో, ఉత్సాహభరితంగా జరిగింది.

## సంస్మరణ సభలో పాల్గొన్న మాజీ మంత్రి ముత్తంశెట్టి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8. ప్రభాతవార్త**

కీ.శే.డా.చందు సుబ్బారావు సంస్మరణ సభలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు తో కాసేపు సంభాషించి ఓదార్చి ధైర్యం చెప్పారు కీ.శే.డా.చందు సబ్బారావు మంచి మార్కిస్టు రచయిత,అభ్యుదయ రచయితల సంఘం లో ప్రముఖుడు.భూభౌతిక శాస్త్రవేత్త, ఆంధ్ర విశ్వ విద్యాలయం లో ప్రొపెసర్ గా ఎంతో మంది విద్యార్థులు ను తీర్చిదిద్దారు.చలం స్త్రీ వాద భావాలను బలంగా నమ్మే వ్యక్తి. స్త్రీవాద వ్యాసాలతో పాటు రాజకీయ వ్యాసాలు కూడా రాసేవారు.కవితా లోకానికి ఓ తీరని లోటు.అవంతి విద్యా సంస్థలో డైరెక్టర్ గా ఎన్నో సేవలు అందించారు.అలాంటి వ్యక్తి ఇకలేరు అనే మాట కలిచివేస్తుంది.ఆయన లేని లోటు కుటుంబానికి పూడ్చ లేనిది.ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు

## బాధితులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**గాజువాక,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు అన్నారు. ఆదివారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. 57వ వార్డు గౌరీ నగర్‌కు చెందిన ఎం. శ్రీనివాసరావుకు రూ 34,100, 61వ వార్డు ప్రియదర్శని కాలనీకి చెందిన సురూ శకుంతలమ్మకు రూ 43,727 విలువైన చెక్కులను అందజేస్తూ.. కష్టకాలంలో ప్రతి కుటుంబానికి ఖిపెద్దకొడుకుఖిలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృదంగ వాద్య కళాకారుడు పెందుర్తి రమేష్ ఇకలేరు



**విశాఖపట్నం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

విశాఖ నగరానికి చెందిన ప్రముఖ మృదంగ వాయిద్య కళాకారుడు పెందుర్తి రమేష్ ఫిబ్రవరి 7వ తేదీ శనివారం రాత్రి 10 గంటల 32 నిమిషాలకు తిరుపతిలో గల స్విమ్స్ ఆస్పత్రిలో ఊపిరితిత్తుల సమస్యతో కాలం చేశారు . వీరికి 50 సంవత్సరాలు భార్య , ఇద్దరు పిల్లలు కలరు. వీరు ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార పరిషత్ లో మృదంగ కళాకారుడిగా పనిచేస్తున్నారు . వీరు మన విశాఖ నగరానికి చెందిన ప్రఖ్యాతి చెందిన మృదంగ విద్వాన్ జి వెంకట్రావు గారి శిష్యులు . వీరికి ఇద్దరు సోదరీమణులు కలరు . సోదరీమణి పి కామేశ్వరి గాయనిగా, వీరి మేనల్లుడు కామేష్ మృదంగ కళాకారునిగా విశాఖలో స్థిరపడ్డారు . వీరి అకాల మృతికి నగరానికి చెందిన పలువురు ప్రముఖులు , కళాకారులు , విశాఖనగరానికి చెందిన వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు ఒక మంచి కళాకారున్ని కోల్పోయామని విచారం వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలియజేశారు . దొండపర్తి రైల్వే డిఆర్ఎం ఆఫీస్ వెనుక రైల్వే క్వార్టర్స్ లోగల వారి స్వగృహం నుండి సోమవారం 9 గంటలకు అంతిమయాత్ర ప్రారంభమై కాన్వెంట్ జంక్షన్ వద్ద గల హిందూ స్మశాన వాటికలో హిందూ సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు నిర్వహిస్తామని వారి సోదరీమణి పి కామేశ్వరి తెలిపారు.

## అనంతుని తెప్పతయారీకి రెండు లక్షలు విరాళంగా ఇచ్చిన లింగిబోతువారు



**పద్మనాభం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి తెప్పోత్సవంకి సంబందించి తెప్పతయారీకి విశాఖపట్నంకి చెందిన లింగిబోతు జనార్ధన్ కుటుంబ సభ్యులు రెండు లక్షల రూపాయలను ఆదివారం కుంతీమాధవస్వామి ఆలయంలో ఉత్సవ కమిటీ ప్రతినిధి ఎంపీపీ రాంబాబుకి అందజేశారు. లింగిబోతు సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం భార్య పైడితల్లి, కుమారులు భాస్కర, జనార్ధన్, శ్రీను, రఘు, హరి, కుమార్తె సరోజినిలు ఈ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్దు, నర్సింహనాయుడు, వెంకటరావు, సన్నిబాబు, కాళ్ల శ్రీను, మునసబు గారి శ్రీను, కె పైడిరాజు పాల్గొన్నారు.

## గాజువాక ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్‌గా పల్లా సందీప్



**గాజువాక,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**

గాజువాక నియోజకవర్గం ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్‌గా పల్లా సందీప్ నియమితులయ్యారు. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు, సోషల్ మీడియా వేదికగా యువతను సంఘటితం చేయడంలో సందీప్ కీలక పాత్ర పోషిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన పల్లా శ్రీనివాసరావుకు సందీప్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉక్కు నిర్వాసిత రైతులు నల్లచొక్కాలతో ఉద్యమించండి

- అమరావతి రైతులకో న్యాయం? 64 గ్రామాల బీసీ రైతులకో న్యాయమా?
- విశాఖ స్టీల్ ప్యాంట్ బిసి నిర్వాసితులకు కూడా భూ పరిహారం ఇవ్వాలి
- పోలవరం ఆదివాసులకు భూపరిహారం ఇవ్వాలి - స్టీల్‌ప్లాంట్
- నిర్వాసితుల న్యాయ పోరాటంలో అండగా ఉంటా - రిటైర్డ్
- డీజీపీ, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త జె. పూర్ణ చంద్రరావు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**

విశాఖ స్టీల్ ప్లాంటుకు 26 వేల ఎకరాల భూములిచ్చిన 64 గ్రామాల రైతులు ధర్నాలు, రాస్తారోకోలతో కాకుండా ప్రభుత్వాల తీరుకు నిరసనగా రాష్ట్రంలో నల్లచొక్కాల ధరించే ఉద్యమం చేయాలని రిటైర్డ్ డీజీపీ, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త శ్రీ జె. పూర్ణ చంద్రరావు గారు పిలుపునిచ్చారు. స్టీల్ ప్లాంట్ కోసం రైతులు వేల ఎకరాల భూములు ధారాదత్తం చేసి గత 35 ఏండ్లుగా ఎదురుచూస్తున్నా.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనికరం లేదని జె. పూర్ణ చంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు భూములిచ్చిన తమకు పరిహారం, ఉద్యోగాలివ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండిచేయి చూపుతున్నాయని నిరసిస్తూ.. విశాఖ పట్టణం గాజువాక లంక గ్రౌండ్‌లో విశాఖ ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం విశాఖ ఉక్కు నిర్వాసితుల ప్రజాగర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు రిటైర్డ్ డీజీపీ, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త శ్రీ డాక్టర్ జె. పూర్ణ చంద్రరావు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు కులాల పాలకులకు రైతులు, బహుజన వర్గాల బహిరంగ సభలు, ధర్నాలు, రాస్తారోకోలకు ప్రభుత్వాలు స్పందించే కాలం ఎప్పుడో పోయిందని, తమిళనాడు పెరియార్ తరహాలో నల్లచొక్కాల ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. 1945లో తమిళనాడులో పెరియార్ నల్లచొక్కాల ఉద్యమం మొదలు పెట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లింల సత్తా చూపారన్నారు. ఆ ఉద్యమ ఫలితమే నేడు తమిళనాడులో బహుజనుల ప్రభుత్వం నడుస్తోందన్నారు. అక్కడ ముఖ్యమంత్రులు ఎవరున్నా.. నిర్ణయాధికారం బీసీలదేనన్నారు. తమిళనాడులో సేలం స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ చేయడాన్ని రద్దు చేసిన విషయాన్ని పూర్ణచంద్రరావు గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో నిర్వాసిత రైతులు నల్ల చొక్కాల ఉద్యమం మొదలు పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా.. నేను నల్లచొక్కా ధరిస్తూ ఉద్యమించడం మొదలు పెట్టానని చెప్పారు. పాలకులను నిలదీయడానికి నిర్వాసిత రైతులు కూడా ధర్నాలు, రాస్తారోకోలు, చేయాల్సిన పనిలేదని నల్లచొక్కాలు వేసి నిరసన తెలుపుదామని స్పష్టం చేశారు. ప్రతి ఫ్యాక్టరీలో, ఆఫీస్‌లో, ప్రతి చోటా రైతులు, కార్మికులు ఈ స్టీల్ ప్లాంట్ లో నల్లచొక్కాలతో ఉద్యమించాలన్నారు. అమరావతిలో పాలక కులాల రైతులకు ఎకరానికి 1250 గజాల పరిహారం ఇచ్చారో.. బీసీలైన స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు కూడా భూ పరిహారం ఇవ్వాలని పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ లో వేల ఎకరాల భూమి చాలా ఉందని, భూమి సాధించుకునే వరక ఉద్యమించాలని బీసీ నిర్వాసితులకు పిలుపునిచ్చారు. లక్ష్యం నెరవేరే వరకు బీసీ రైతులతో కలిసి నడుస్తానని హామీ ఇచ్చారు. పోలవరం ఆదివాసి రైతులకు డామ్ కింద భూములను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు బీసీ నిర్వాసితుల ఐక్య సంఘం ముఖ్య సలహాదారు వై. మహదేవ్, రైతు సంఘాల సమన్వయ కర్త, మాజీ ఎంపీ వడ్డే శోభనాదీశ్వరరావు, పరాంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజకులు అన్ని రంగాల్లో రాణించాలి: కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి

**గాజువాక, ఫిబ్రవరి 8: ప్రభాతవార్త**



వెనుకబడిన వర్గాల్లో ఒకటైన రజక సామాజిక వర్గం ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని జీవీఎంసీ 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం 69వ వార్డులో రజక సామాజిక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన బల్లల పండుగకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ.. రజకుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రజకులకు తగిన ప్రాధాన్యత దక్కేలా చూస్తామన్నారు. అనంతరం రజక సంఘ ప్రతినిధులు కార్పొరేటర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రజక సామాజిక వర్గ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గాయకుడు దుర్గాప్రసాద్‌కు భక్తిగాన వతంస్థ బిరుదు ప్రదానం

**గాజువాక,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**



ఆధ్యాత్మిక కీర్తనలతో భక్తులను రంజింపజేస్తున్న దుర్గా మల్లేశ్వర భక్తి గీతాంజలి వ్యవస్థాపకులు లాభాల దుర్గాప్రసాద్‌ను పెదగంట్యాడ హెచ్‌బీ కాలనీలోని వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు. ఆలయంలో అన్నమాచార్య కీర్తనలను అద్భుతంగా ఆలపించిన ఆయన్ను సంగీత మాధురి అధ్యక్షుడు అద్దంకి రాఘవాచార్యులు శాలువాతో సత్కరించి, భక్తిగాన వతంస్థ బిరుదును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాఘవాచార్యులు మాట్లాడుతూ.. తన గళం ద్వారా ఆధ్యాత్మిక సేవ చేస్తున్న దుర్గాప్రసాద్ అభినందనీయులని కొనియాడారు. ఆలయ కార్యక్రమాల్లో దుర్గాప్రసాద్ దంపతులు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు.

## ఉచిత వైద్య శిబిరంలో వంద మందికి పరీక్షలు

**ఆనందపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**



మండలంలోని బోని పంచాయతీ రామునేనిపేటలో పిఎంపాలెం ఫ్రెండ్స్ వనితా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ ఆస్పత్రి వైద్య నిపుణులు సుమారు వంద మందికి క్యాన్సర్, బీపి, షుగర్ వంటి వ్యాధులకు పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బి. పద్మజ డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఆర్.ఆర్. మహేష్, జ్యోతి కమల, సూరాల సత్య వరప్రసాద్, బోని సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పైడిమాంబ ఉత్సవాల్లో క్రీడా పసందువెంకన్నపాలెంలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

**గాజువాక, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**



64వ వార్డు వెంకన్నపాలెంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమైంది. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవన్‌రెడ్డి మాట్లాడుతూ.. పండుగ సమయాల్లో క్రీడలు నిర్వహించడం వల్ల గ్రామంలో ఐక్యత పెరుగుతుందని, యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి గెలుపొందాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ యూత్ సభ్యులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముడసర్లోవలో రెడ్డి సామాజికవర్గ ఆత్మీయ కలయిక

- విజేతలకు బహుమతులు అందజేసిన దేవన్‌రెడ్డి

**గాజువాక,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**



నగరంలోని ముడసర్లోవ పార్కు ఆదివారం సందడిగా మారింది. గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖిఆత్మీయ కలయికఖి (వన భోజనాలు) కార్యక్రమంలో ఆ సామాజికవర్గ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి వైకాపా గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉరుకుల పరుగుల జీవితంలో ఇలాంటి ఆత్మీయ కలయికలు మానసిక ప్రశాంతతను ఇస్తాయని, బంధుమిత్రుల మధ్య అనురాగాలను పెంపొందిస్తాయని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో అసోసియేషన్ ముందుండాలని ఆకాంక్షించారు. వనభోజనాల సందర్భంగా అసోసియేషన్ సభ్యులు, మహిళలు పిల్లలకు వివిధ రకాల క్రీడలు, సాంస్కృతిక పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు దేవన్‌రెడ్డి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:**

విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. అలాగే మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలు, వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## పోలీసులకే బెదిరింపులా..!

- *సివిల్ వివాదాన్ని క్రిమినల్ కేసుగా మలచే యత్నం విఫలం*
- *ధైర్యంగా చట్టబద్ధంగా వ్యవహరించిన మహారాణిపేట పోలీసులు*

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

సివిల్ కోర్టులో పరిష్కారానికి ఉన్న ఆస్తి వివాదాన్ని క్రిమినల్ కేసుగా చిత్రీకరించాలనే యత్నాన్ని మహారాణిపేట పోలీసులు ధైర్యంగా అడ్డుకున్నారు. మీడియా ప్రతినిధినని చెప్పుకుంటూ పోలీసులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసిన ఓ వ్యక్తి చర్యలను పోలీసులు తిప్పికొట్టారు. జగదాంబ జంక్షన్ ప్రాంతానికి చెందిన అత్తిలి శ్రీనివాస్ రావు కుటుంబానికి సంబంధించిన ఆస్తిపై కుటుంబ సభ్యుల మధ్య సివిల్ కోర్టులో వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి పోలీసుల వద్దకు తరచూ వచ్చి, చిన్న సంఘటనను హత్యాయత్నంగా పరిగణించి కేసు నమోదు చేయాలంటూ తీవ్ర ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.పోలీసులపై తప్పుడు కథనాలు రాయించి, అవి ఉన్నట్లు చెప్పే గుర్తుతెలియని పత్రాలను ఉన్నతాధికారులకు వాట్సాప్ ద్వారా పంపిస్తూ బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఈ వ్యవహారాన్ని సివిల్ వివాదంగా భావించిన మహారాణిపేట పోలీసులు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించి, వాస్తవాలు తేలిన తర్వాతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనితో అసంతృప్తికి గురైన ఆ వ్యక్తి పోలీసులపై బెదిరింపులకు పాల్పడ్డాడన్న ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ, ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా చట్టబద్ధంగా వ్యవహరించిన మహారాణిపేట పోలీసులు సివిల్ వివాదాన్ని క్రిమినల్ కేసుగా మార్చే ప్రయత్నాన్ని పూర్తిగా అడ్డుకున్నారు. మీడియా పేరుతో పోలీసులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలను సహించేది లేదని, ప్రతి కేసులోనూ చట్టప్రకారమే చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## మానసిక సమస్యలతో యువకుడు.. వైద్య చికిత్సకు తరలింపు

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ యువకుడిని పెందుర్తి పోలీసులు ప్రభుత్వ మానసిక ఆరోగ్య ఆసుపత్రికి తరలించారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం గుల్లిపల్లి గ్రామానికి చెందిన దొంక జ్యోతి స్వరూప్ (20) అనే యువకుడు కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతూ, ఇంట్లోనూ, పెందుర్తి రైతు బజార్ ప్రాంతంలోనూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై అతని తల్లి దొంక గంగా దేవి (41) పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కుమారుడు తరచూ తనపై దాడులకు పాల్పడుతూ, కారణం లేకుండా రోడ్లపై తిరుగుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అతని మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ప్రజల భద్రత దృష్ట్యా తక్షణ వైద్య చికిత్స అవసరమని తెలిపారు. ఫిర్యాదు అందుకున్న పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ స్పందించి, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్-2017 లోని సెక్షన్ 100 ప్రకారం చర్యలు చేపట్టారు. యువకుడిని గవర్నమెంట్ హాస్పిటల్ ఫర్ మెంటల్ కేర్, విశాఖపట్నంకు తరలించి, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేశారు.మానసిక సమస్యలతో బాధపడుతున్నవారికి తగిన వైద్య సహాయం అందించడం, అలాగే ప్రజల భద్రతను కాపాడడమే పోలీసుల లక్ష్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పెందుర్తి పోలీసులు ప్రజలకు సూచించారు.

## విద్యార్థుల భద్రతపై పోలీసుల ఫోకస్

- నరవ బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో పోలీసుల అవగాహన కార్యక్రమం

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విద్యార్థుల భద్రతతో పాటు సమాజంలో నేరాలపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని నరవ బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ జిలాని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై వివరించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందేందుకు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన, ఆత్మవిశ్వాసం మరియు బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థుల రక్షణతో పాటు నేర నివారణ దిశగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పెందుర్తి పోలీసులు పేర్కొన్నారు.

## దోమల మందు పొగతో నవోదయ స్కూల్లో కలకలం

- 36 మంది విద్యార్థులకు అస్వస్థత..!

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

విశాఖ నగరంలోని బక్కన్నపాలెం నవోదయ పాఠశాలలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దోమల నివారణ కోసం ఉపయోగించిన మందు పొగ కారణంగా 36 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్టు తెలుస్తుంది. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో వారిని వెంటనే కొమ్మాది ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల్లో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.. మిగిలిన విద్యార్థులకు కూడా తలనొప్పి, వాంతులు, ఊపిరాడకపోవడం వంటి లక్షణాలు కనిపించినట్లు సమాచారం. ఆసుపత్రిలో వైద్యులు పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పాఠశాల యాజమాన్యం , సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు. దోమల నివారణ చర్యల్లో నిర్లక్ష్యం వహించారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ong-6_ong-6.qxd 2/9/2026 12:46 AM Page 1






## ఎస్టీ కమిషన్ చైర్మన్ ను సన్మానించిన గిరిజన సంఘాలు

**రంపచోడవరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



పోలవరం జిల్లా రంపచోడవరం మండల కేంద్రంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి కి గిరిజన సంఘాలు అభినందన సభను ఏర్పాటు చేశాయి. గిరిజన సంఘాల ఆహ్వానంపై చైర్మన్ సభకు హాజరయ్యారు. అభినందన సభలో చైర్మన్ మాట్లాడుతూ గిరిజనులు అందరూ ఐక్యతగా ఉండాలని సూచించారు. జాతి అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ తోడుగా కట్టుబడి ఉంటానని తెలిపారు. సంఘాల పేర్లతో, పార్టీల పేర్లతో విడిపోకుండా ఐక్యంగా ఉండాలని సభముఖంగా కోరారు. గిరిజనులకు ఎలాంటి సమస్య వచ్చినా తానే ముందుండి పరిష్కరిస్తానని అన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా గిరిజన జాతికి ఒక పెద్ద అధికార ప్రతినిధి పదవి రావడం ఆనందంగా ఉందని గిరిజన నాయకులు, ఆదివాసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ,"పదవి అంటే అధికారం కాదు, అది ఒక బాధ్యత. ఈ పదవితో నా బాధ్యత మరింత పెరిగింది" అని సభముఖంగా వెల్లడించారు.

## సమాజ హిత అంశాలపై పోలీస్ క్లాస్..!

**- రాజేంద్రపాలెం వారపు సంతను సందర్శించిన కొయ్యూరు సీఐ, మంప ఎస్సై**

**కొయ్యూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



సమాజ హిత అంశాలపై మారుమూల గిరిజనులకు పోలీసులు క్లాస్ తీసుకున్నారు. ఆదివారం మండలంలోని రాజేంద్రపాలెం వారపు సంతను కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, మంప ఎస్సై సీదరి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా వారపు సంతకు వచ్చిన మారుమూల గిరిజనులతో వారు మాట్లాడుతూ గంజాయి సేవనం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సైబర్ మోసాలు వాటి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత, రోడ్డు భద్రత కోసం హెల్మెట్ ధరించాల్సిన అవసరం, మహిళలపై జరిగే నేరాల నివార ణప్రజలు చట్టాలను పాటిస్తూ, పోలీస్ శాఖతో సహకరించాల్సిన ఆవశ్యకత తదితర అంశాలపై అవగాహన కల్పించి, భద్రమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మారుమూల గిరిజనులు పాల్గొన్నారు. సల్దిగడ్డ కొత్తపల్లి యూత్ కు వాలీబాల్ కిట్ పంపిణీ: మండలంలోని బంప పోలీస్ స్టేషన్ పరిధిలోని, బూదరాళ్ల పంచాయతీ లోని సల్దిగడ్డ కొత్తపల్లి యువతకు ఆదివారం కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, మంప ఎస్ఐ సీదరి శ్రీనివాస్ వాలీబాల్ కిట్ ను అందించారు.

## కొండసంతలో 15 అడుగుల కొండచిలువ.. - గ్రామస్తుల చేతిలో హతం

**కొయ్యూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



మండలంలోని మూలపేట పంచాయితీ, కొండసంత గ్రామంలో ఆదివారం సాయంత్రం సుమారు 15 అడుగుల పొడవు గల కొండచిలువ ప్రత్యక్షమవడంతో గ్రామస్తులు బెంబేలెత్తిపోయారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్ర సమీపంలో కనిపించిన ఈ కొండచిలువను గ్రామస్తులు చాకచక్యంగా వ్యవహరించి హతం చేశారు. కాగా ఇంత పెద్ద కొండచిలువ గ్రామంలో ప్రవేశించడంపై గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

## నేటి నుండి జిల్లాలో అశ్రమపాఠశాలలను అధికారుల బృందాలు పరిశీలన.. డిప్యూటీ డైరెక్టర్ రుక్మాంగదయ్య

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



పోలవరం జిల్లాలో గల 78 గిరిజన సంక్షేమ అశ్రమ పాఠశాలలను సోమవారం నుండి 9 శాఖల అధికారుల బృందం సందర్శించి కావాల్సిన సౌకర్యాలపై సమగ్ర నివేదికను ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ ఆదేశించారని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాంగదయ్య తెలిపారు. పంచాయితీరాజ్, విద్యుత్, వైద్యం, పశువైద్యం, వ్యవసాయం, గిరిజన సంక్షేమ శాఖ, ఆర్. డబ్ల్యు. ఎస్, విద్యా శాఖ వారంతా వారి శాఖలు పరిధిలో సమస్యలను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లాలో రెండు టీమ్ లు 9 తేదీ సోమవారం నుండి పరిశీలన చేస్తారని రుక్మాంగదయ్య అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు.. ఎస్. ఐ చినబాబు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 08, ప్రభాత వార్త**



మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకొంటామని జడ్డంగి ఎస్. ఐ చినబాబు యువకులకు అవగాహనను కల్పించారు. ఆదివారం రామాలయం సెంటర్ వద్ద పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని ఆపి రికార్డులను ఎస్. ఐ పరిశీలించారు. అనంతరం రోడ్డు ప్రమాదాలు నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలను ఎస్. ఐ అవగాహన ను కల్పించారు. వేగంగా వాహనాలను నడపటం వల్ల కూడా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని ఎస్. ఐ. వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చినబాబు, ఏ. ఎస్. ఐ. సురేష్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హోం గార్డు పడాల్ ఏ. పి. ఎస్. పి హెడ్ కానిస్టేబుల్ లు సత్యనారాయణ, రేగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంకు 2 వేలు రుద్రాక్షలు ఇచ్చిన ధర్మ వీర సంస్థ

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



శతాబ్ద చరిత్ర కలిగి ఏకరాతి గృహలో స్వయం భూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయాన్ని రాజమండ్రికి చెందిన హిందూ పరిరక్షణ సంస్థ " ధర్మ వీర" సభ్యులు ఆదివారం సందర్శించి, పూజలను చేసాను. అనంతరం 2 వేలు పంచముఖి రుద్రాక్షలు, విభూతి, పూజా సామాగ్రిని ఆలయ కమిటీకి అందజేశారు. రుద్రాక్షలను సోమవారం శివుని అభిషేకంలో పూజలను చేసి వాటిని భక్తులకు అందించాలని ధర్మవీర సంస్థ అంగటి విజయ, వెల్లాల నాగార్జున, రామన శ్రీనివాస్ (స్టార్ శ్రీను) కమిటీకి తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, వాసంశెట్టి గంగాధర్, వల్లూరి మణికంఠ పాల్గొన్నారు. పంచముఖి (5 ముఖాల) రుద్రాక్ష సాక్షాత్తు శివుని స్వరూపమైన భికాలాగ్ని రుద్రునికికి ప్రతీక. ఇది జ్ఞానాన్ని, ఏకాగ్రతను పెంపొందించి, కోపం మరియు అహాన్ని తగ్గిస్తుందని పండితులు అన్నారు. బృహస్పతి గ్రహం పాలిత ఈరుద్రాక్ష మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక శక్తి, రక్తపోటు నియంత్రణ వంటి ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది. 14 ఏళ్ల పైబడిన వారు దీనిని ధరించవచ్చని పండితులు తెలిపారు.

## భక్తులకు ప్రసాదంగా రుద్రాక్షలు: ధర్మవీర్ సమస్త ప్రత్యేక కార్యక్రమం

**అడ్డతీగల, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజమండ్రి కేంద్రంగా పనిచేస్తున్న ధర్మవీర్ సమస్త ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలోని పలు శివాలయాలకు రుద్రాక్షలు, పూజా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవీర్ సమస్త సభ్యులు విజయ్, వెల్లాల నాగార్జున పాల్గొని ఆలయ కమిటీలకు సామాగ్రిని అందజేశారు. వైరామవరం, అడ్డతీగల, తిమ్మాపురం, రాజవొమ్మంగి మండలాల పరిధిలోని శివాలయాలకు మొత్తం 3,000 రుద్రాక్షలను అందజేశారు. ఈ రుద్రాక్షలను మహాశివరాత్రి రోజున ఆలయాలకు వచ్చే భక్తులకు పంపిణీ చేయనున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు. భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ధర్మవీర్ సమస్త ప్రతినిధులు పేర్కొన్నారు.

# కలుషిత ఆహారం తిని ఆస్పత్రిలో చేరిన విద్యార్థులను పరామర్శించిన చైర్మన్

**రంపచోడవరం. ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ దేవరపల్లి గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగినట్టు సమాచారం అందిన వెంటనే రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి హుటాహుటిన పాఠశాలకు చేరుకొని పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. దేవరపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగినట్టు తెలిసిన వెంటనే చైర్మన్ విజయవాడ కార్యాలయం నుండి వెంటనే బయలుదేరి సంఘటన స్థలానికి చేరుకున్నారు. గిరిజన విద్యార్థులకు ఏదైనా సమస్య కలిగితే అది తన కుటుంబానికి జరిగినట్టే అని భావిస్తూ బాధ వ్యక్తం చేశారు. ప్రతి గిరిజన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను చైర్మన్ ఆదేశించారు. పాఠశాలలో శుభ్రత లోపించడం, ఆహార పదార్థాలు సరిగా ఉడికించకపోవడం, మెనూ పాటించకపోవడం, తాగునీటి సదుపాయం బాగోలేకపోవడం వంటి విషయాలను చైర్మన్ గమనించారు. ట్యాప్ వాటర్ పూర్తిగా పనిచేయకపోవడం, అధికారుల మరియు నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేవరపల్లి పాఠశాల అధికారులపై చైర్మన్ తీవ్రంగా మండిపడ్డారు. పాఠశాలలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, అవసరమైన సామాగ్రి అందించాలని సంబంధిత ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి ఆరోగ్య కేంద్రం మరియు రంపచోడవరం ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న విద్యార్థులను చైర్మన్ పరామర్శించారు. చైర్మన్ ఆదేశాల మేరకు అధికారులు వెంటనే స్పందించి, ఆ పాఠశాలకు అవసరమైన సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మారేడుమిల్లి చెక్‌పోస్ట్‌ను కూడా చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి తనిఖీ చేసి, సరైన రసీదు నిర్వహణ లేదని గుర్తించారు. రసీదు విధానం తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## మహాశివరాత్రి పూజలకు సిద్ధమైన శివాలయం

**- రూ. 2 లక్షలు విలువైన అలంకరణ వస్తువులు ఇచ్చిన భక్తులు**

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



వాతంగి గ్రామ నాగులకొండ పర్వతంను చేరి జలపాతాలు ప్రక్కనే కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ వన దుర్గా నాగలింగేశ్వరస్వామి ఆలయాన్ని మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకంగా కమిటీ సభ్యులు, వాతంగి గ్రామస్తులు సిద్ధం చేశారు. ఈ నెల 15 తేదీ నుండి 19 తేదీ వరకూ ప్రతీ రోజు ఆలయం వద్ద అభిషేకాలు, శివ పార్వతుల కళ్యాణం, అన్న సమారాధన చేయడానికి ఏర్పాట్లను కమిటీ చేశారు. ఈ ఆలయంలో దేవుళ్ళకు రూ. 2 లక్షలు విలువైన అలంకరణ వస్తువులను భక్తులు ఇచ్చారని పురోహితులు తెలిపారు. ఏలేశ్వరం వాస్తవ్యులు, గత వాతంగి వాసులు గొల్లపల్లి ఈశ్వరరావు వారి కుటుంబ సభ్యులు రూ. 1.30 లక్షలు విలువైన శివుడు, గౌరీదేవి, వినాయకుడు విగ్రహాలకు వెండి కిరీటాలను ఇచ్చారు. పురోహితులు ఈమని సత్యనారాయణ, కుటుంబ సభ్యులు రూ. 40 వేలు విలువైన శివ పార్వతుల పంచలోహ విగ్రహాలు, కవచాలు, దారపాత్రలను ఆలయానికి ఇచ్చారు. సింహాద్రిపురం వాస్తవ్యులు నామల వీర రామకృష్ణ దంపతులు రూ. 28 వేలు విలువైన పంచ లోహ మకర తోరణాలను ఇచ్చారని వాతంగి, గ్రామస్తులు కమిటీ వారు తెలిపారు.

## రోడ్డు కోసం ప్రజాపోరాట విజయం..

**- రెండు జిల్లాల మధ్య మొదలైన రహదారి పనులు**

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**





రెండు జిల్లాలు మధ్య దశాబ్దకాలం గా పరిష్కారం కాని రహదారి సమస్య కోసం ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు చేసి పోరాటంతో రహదారి పనులు మొదలు పెట్టారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుండి జె. అన్నవరం వరకూ 11 కి. మీ రెండు జిల్లాల మధ్య ఆర్ అండ్ బి రహదారి కోసం గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు, ప్రజలుతో కలిసి గత సం. సెప్టెంబరు 17 తేదీ న గొంటువానిపాలెం వద్ద నిరసన, వంటావార్పు చేశారు. దీనిపై అడ్డతీగల పోలీసులు సుమారు 40 మందికి నోటీసులు ఇచ్చారు. మరలా జనవరి 22, 23 తేదీల్లో శాంతియుత నిరసన దీక్షలను రామారావు ఆధ్వర్యంలో మరొకసారి ఏలేశ్వరం మండలం రమణయ్య పేట సమీపంలో కార్యక్రమాలను చేశారు. కాకినాడ, పోలవరం జిల్లాల పోలీసులు నిరసన కార్యక్రమాలకు వెళ్లకుండా అన్ని ప్రాంతాల్లో చెక్ పోస్టులు పెట్టి అడ్డుకొన్నారు. నిరసన కొనసాగింది. 23 తేదీన ఆర్ అండ్ బి పెద్దాపురం డి. ఇ రాఘవరావు ఫిబ్రవరి మొదటి వారంలో పనులు మొదలు పెడతామని లిఖిత పూర్వక హామీతో నిరసన విరమించారు. ఏలేశ్వరం పోలీసులు 10 మందికి నోటీసులు ఇచ్చారు. ఈకార్యక్రమంలో లోతా రామారావు, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, సి. ఐ. టి. యు నాయకులు మట్ల వాణిశ్రీ, సర్పంచ్ లు కుంజం జగన్నాదం, కోర్ల సూరిబాబు, సవిరాల చంద్రుడు, కించు వెంకటలక్ష్మీ, బీమిరెడ్డి సుబ్బలక్ష్మీ, అగూరి సుబ్బలక్ష్మీ, గిరిజన సంఘం సింగిరెడ్డి అచ్చారావు, పాండవులు సత్యనారాయణ, కాళ్ళ రాజబాబు, జర్తా రాజు, వైస్సార్సీపీ దాట్ల వెంకటేష్ రాజు, సింగిరెడ్డి రామకృష్ణ, అడపా కామేష్, జుర్రా జాన్ బాబు, ఆధ్య రమేష్, దుర్గబాబు, ఈకా పార్వతి, అన్నవరం రమణ, భారీగా సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.మొదలైన రహదారి పనులు.. ఎమ్మెల్యే పరిశీలన ఫిబ్రవరి 8 తేదీ ఆదివారం రహదారి పనులను ఆర్ అండ్ బి అధికారులు మొదలు పెట్టారు. ఈ 11 కి. మీ. రహదారి నిర్మాణపనులకు రూ. 22 కోట్లు ఎస్టిమేషన్ కాగా ఇంకా రూ. 12 కోట్లు తో మూడు కిలో మీటర్లు సీసీ రోడ్డు, 8 కి. మీ. బి. టి రహదారిని వేస్తామని జె.ఇ సాయికిరణ్ ప్రభాతవార్తకు తెలిపారు. రహదారి పనులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరిశీలించారు. వివరాలను జె. ఈ. సాయి కిరణ్ ను ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, పిఎసిఎస్ అధ్యక్షులు సూతి బూరయ్య, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, కూటమి నాయకులు పర్వత సురేష్, బస ప్రసాద్, మండపాక అలకరాజ్, పలివెల శ్రీను, రుచి రమేష్ ఉన్నారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డెన్ సస్పెండ్

**రంపచోడవరం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త**



మారేడుమిల్లి మండలం దేవరపల్లి బాలురు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు ఆహార పదార్థాలు తయారుచేసి విద్యార్థులకు అందించడంలో నిర్లక్షయం వహించిన డిప్యూటీ వార్డెన్ కె.గణపతిని, కుక్ పి. లక్ష్మీని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి,పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈనెల ఎనిమిదో తారీకు శనివారం మారేడుమిల్లి మండలం దేవరపల్లి ఆశ్రమ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు శనివారం మధ్యాహ్నం ఆహార పదార్థాలు తిన్న తర్వాత కడుపునొప్పి, వాంతులు విరోచనాలతో బాధపడుతున్న వారిని హుటాహుటిన రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి మెరుగైన వైద్య సేవల కొరకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రోజు 62 మంది విద్యార్థులను పూర్తిస్థాయిలో ఆరోగ్యం బాగున్నందున ఆసుపత్రి నుండి డీఛార్జీ చేయడం జరిగిందని అదేవిధంగా సోమవారం అనగా తొమ్మిదో తారీఖున మిగిలినవి వారిని పూర్తిస్థాయిలో ఆరోగ్యం గా ఉన్నవారిని అందరినీ ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో డీఎం అండ్ హెచ్ ఓ పి. సరిత ఆధ్వర్యంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విధుల పట్ల నిర్లక్షయం వహించినందుకుగాను డిప్యూటీ వార్డెన్ కె. గణపతిని, కుక్ పి. లక్ష్మిని సస్పెండ్ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి జె. శంభుడు పరివేక్షణలో నిర్లక్షయం వహించినందుకు సోకజ్ నోటీసు అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు డి.నాగేశ్వరరావును విధుల పట్ల నిర్లక్షయం వహించినందుకు శనివారం సాయంకాలం సోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న విద్యార్థులందరూ ప్రస్తుతం క్షేమంగా ఉన్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## జోగంపేటలో శ్రీ గౌరీ పరమేశ్వర ఉత్సవాల్లో.. పలు సాంస్కృతిక కార్యక్రమాలు

**గొలుగొండ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



జోగంపేట గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వర ఉత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. పలు సంస్కృతిక కార్యక్రమాలతో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ ఉత్సవాలకు వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు శివపార్వతుల దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు.

## ఘనంగా రాజబాబులు పండగ నిర్వహించిన సివిల్ సప్లై హమాలీలు

**అడ్డతీగల ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



రాజబాబులు పండగను సివిల్ సప్లై హమాలీలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ వైభవంతో నిర్వహించారు. ప్రతి ఏటా సంక్రాంతి అనంతరం ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు విశేషంగా జరుపుకునే ఈ పండగకు స్థానికంగా విశేష ప్రాముఖ్యత ఉంది. గిరిజనుల విశ్వాసాల ప్రకారం అడవిలో నివసించే అడవి రాజులు రైతులు, గ్రామస్తులను అన్ని విధాలా ఆపదల నుంచి కాపాడుతారని నమ్మకం. ఆ విశ్వాసానికి ప్రతీకగా రాజబాబులు పండగను నిర్వహిస్తూ, అడవి రాజులకు పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వెదురులతో తయారు చేసిన విల్లులను ప్రతిష్ఠించి, వాటికి ప్రత్యేక పూజలు చేయడం గిరిజన సంప్రదాయంలో ఒక ముఖ్యాంశంగా నిలుస్తుంది. పండగ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు అడవిలో ఆటపాటలు, సాంప్రదాయ నృత్యాలు, ఉత్సవ వాతావరణం కనిపించింది. రాజబాబులు ప్రసాదాన్ని భక్తులు స్వీకరించి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందంగా గడిపారు. అడవిలో తిరిగే రైతులకు, గ్రామస్తులకు ఎటువంటి ప్రమాదాలు సంభవించకూడదని అడవి రాజులను ప్రార్థించడం ఈ పండగ ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. ఈ పండగ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు మాత్రమే కాకుండా, బయట ప్రాంతాల్లో ఉన్న తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులను కూడా ఆహ్వానించి ఘనంగా జరుపుకున్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించడంలో రాజబాబులు పండగ కీలక పాత్ర పోషిస్తోందని పెద్దలు పేర్కొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు

**అడ్డతీగల ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**



ఆర్డబ్ల్యూఎస్ అండ్ ఎస్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీవీవీ నాగేశ్వరరావు అడ్డతీగల లో పర్యటించారు. ఈ సందర్భంగా అడ్డతీగల గురుకుల పాఠశాల, గురుకుల జూనియర్ కాలేజీల్లో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అడ్డతీగల గురుకుల పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాల కోసం రూ.90 లక్షల వ్యయంతో 30 టాయిలెట్లు, 15 బాత్రూములు మంజూరు చేసినట్లు ఈఈ నాగేశ్వరరావు తెలిపారు. అలాగే ఏపీ ఆర్ గురుకుల జూనియర్ కాలేజీ బాయ్స్ లో రూ.36 లక్షల అంచనా వ్యయంతో 12 టాయిలెట్లు, 6 బాత్రూముల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. పరిశీలన సందర్భంగా నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఈఈ ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా టాయిలెట్లు, బాత్రూముల నిర్మాణంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, ఏఈ చందు పాల్గొని, పనుల పురోగతి, ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యతపై వివరాలు తెలియజేశారు. చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్న సమారాధన

**పాడేరు,ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**



పాడేరు గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో శాసనసభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆదివారం అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు,ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ, కిల్లు చంద్రమోహన్ కుమార్, బోనంగి వెంకటరమణ, కూడెపు సూర్య ప్రకాష్, లకే రత్నా బాయ్, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, పలాసి రమణమ్మ, జంప రంగి సత్తిబాబు, మోదా స్వరూప తదితరులు పాల్గొన్నారు

## 12 సమ్మె విజయవంతం కై గోడపత్రిక విడుదల: సిఐటియు

**పాడేరు,ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**



నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రధాన డిమాండ్ పై కార్మిక సంఘాలు ఐక్య కార్యాచరణతో ఈ నెల 12న తేదీన దేశవ్యాప్తంగా సమ్మె జయప్రదం చేయాలని అల్లూరి జిల్లా సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పాడేరులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, కోశాధికారి ఎస్ బి పోతురాజు, సహాయ కార్యదర్శి ఎల్ సుందర్రావు గోడ పత్రిక విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు రైతులకు మధ్యతరగతి ప్రజలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. కార్మికులకు నష్టం కలిగే నాలుగు లేబర్ కోడ్స్ తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పథకాన్ని ఎత్తివేసే ఎందుకే మార్పులు చేర్పులు చేస్తున్నారని అందులో భాగంగా మహాత్మా గాంధీ పేరు మార్పు చేశారని తెలిపారు.తక్షణం యదా విధంగా ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు, పర్మినెంట్, సమ్మె చేసే హక్కు కోల్పోతారని అన్నారు. ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మె కేంద్ర ప్రభుత్వంతో తాడోపేడు తేల్చుకునేందుకే కార్మికులు సిద్ధం కావాలని 12న మండల కేంద్రాల్లో జరిగే ప్రదర్శనలు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనే కేంద్రానికి హెచ్చరిక చేయాలని కార్మికుల సత్తా తెలపాలని విజ్ఞప్తి చేశారు.

## తల్లిదండ్రులకు ఐవిఆర్ఎస్ యాప్ పై అవగాహన అవసరం

**కొయ్యూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**



తల్లిదండ్రులు ఐవిఆర్ఎస్ యాప్ పై విధిగా అవగాహన కలిగి ఉండాలని కొయ్యూరు బీసీ సంక్షేమ వసతి గృహ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇంగువ సత్యవతి అన్నారు. ఆదివారం వసతి గృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థినుల విద్యాభ్యాస తీరుపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా వారిపై దృష్టి సారించాలన్నారు. అలాగే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు విద్యార్థులకు దిశానిర్దేశం చేసినప్పుడే వారికి పరీక్షలలో, అలాగే భవిష్యత్తులో ఉన్నత స్థానం లభిస్తుందని హెచ్ డబ్ల్యుఓ సత్యవతి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో అన్న సమారాధన

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 8 భారత వార్త)**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రతి ఆదివారం పేదలకు అన్న సమాధానం కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం పద్మనాభ రాజుపేట వాస్తవ్యులు చేబ్రోలు సన్యాసమ్మ మరియు వీరి మనుమలు పరసవేది సాయి. వాసు వారి ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించామని కమిటీ సభ్యులు తెలియజేశారు.

# ఆనంద నిలయం.. చీపురుపల్లి రెవెన్యూ కార్యాలయం..

చీపురుపల్లి ఫిబ్రవరి.8 ప్రభాతవార్త..



రాజుగారు తలుచుకుంటే కొరడా దెబ్బలకు కరువు ఉండదు. అదే సామెత మాదిరిగా వీఆర్వో తలుచుకుంటే రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి లక్ష రూపాయలు వసూలు చేసి మార్పు చేసే అధికారిగా చీపురుపల్లి మండలంలో పేరుగాంచారు. రాజాం రెవిన్యూ పరిధిలో పని చేస్తున్న సమయంలో అవినీతి అధికారులకు ఆయన చిక్కినప్పటికీ కొంతమంది స్థానిక నాయకుల సహకారంతో బయటపడ్డారు. చీపురుపల్లిలో విఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సుమారు 6 రెవిన్యూ గ్రామాలను ఎంపిక చేసుకొని ప్రత్యేకించి భూ సమస్యలు ఉన్నచోట్ల తాను పరిష్కరిస్తానంటూ లక్షల రూపాయలు వసూలు చేస్తూ యథేచ్ఛగా చలామణి అవుతుండడంతో స్థానికంగా పలువురు రెవెన్యూ ఉన్నత అధికారుల పనితీరు పట్ల విమర్శల వర్షం కురిపిస్తున్నారు. చీపురుపల్లి రెవెన్యూ కార్యాలయంలో మరో దిగువ స్థాయి ఉద్యోగిని సహకారంతో కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్వో ఆనందరావుతోపాటు మరి కొంత మంది వీఆర్వోలు యదేచ్ఛ గా అక్రమాలకు పాల్పడుతూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారంటూ రైతులు వాపోతు న్నారు . గ్రామాల పరిధిలో రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరిస్తానంటూ మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో లాలూచీ జరిపి కొన్ని వందల ఎకరాల రికార్డులను ఇప్పటికే తారుమారు చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారుల సంతకాలతో పాటు మండల రెవెన్యూ సర్వేయర్ సంతకాలు కూడా సదరు విఆర్ఓ ఫోర్జరీ చేస్తూ లక్షలాది రూపాయలను కొల్లగొడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. సదరు విఆర్ఓ కారణంగా చీపురుపల్లి మండల రెవెన్యూ కార్యాలయం అవినీతిమయం అయిందంటూ బహిరంగంగా పలు ఆరోపిస్తున్నారు. గతంలో ఆయన పని చేసిన కేంద్రాలలో అవినీతి ఆరోపణలు పై సస్పెండ్ అయినప్పటికీ రెవెన్యూ ఉన్నత అధికారులు ఆయన పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీకి కొమ్ముకాస్తూ విఆర్ఓ ఇష్టారాజ్యంగా రికార్డులను మార్పు చేసి రెవెన్యూ అధికారులు కూడా మభ్యపెట్టి వారసులైన రైతులకు కూడా అన్యాయం జరుగుతున్నారంటూ పలువురు విమర్శిస్తున్నారు. చీపురుపల్లి మండలంలోని పత్తికాయ వలస, గొల్లలములగం, కర్లాం, మెట్టపల్లి తదితర ప్రాంతాల్లో భూ రికార్డుల తారుమారు కొరకు లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులకు స్పందించి చీపురుపల్లి రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాల పట్ల దృష్టి సారించకపోతే వందలాది మంది రైతులు మూకుమ్మడిగా కలెక్టరేట్కు ముట్టడించి చీపురుపల్లి రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలను వివరించి ఫిర్యాదు చేస్తామంటూ పలు రైతుల సిద్ధపడుతున్నారు. ప్రత్యేకించి వీఆర్వో ఆనంద్ లాంటి అవినీతి అధికారుల పైన చర్యలు తీసుకుంటే మరి కొంత మంది భయపడి రైతులకు న్యాయం చేస్తారంటూ పలువురు సూచిస్తున్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా కమిటీలు పనిచేయాలి.. వైసిపి నేత బొత్స అనూష

చీపురుపల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త..



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ కమిటీలు పనిచేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బొత్స అనూష పిలుపునిచ్చారు.. ఆదివారం నాడు చీపురుపల్లి కర్లాం గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వారికి సేవలను అందజేయడంలో ప్రతి ఒక్క కార్యకర్త అందుబాటులో ఉండాలని కోరారు. చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో వైస్సార్సీపీ నాయకులు బాణాన శ్రీను, బాణాన రమణ ఏర్పాటు చేసిన మన కార్యకర్త బి మన కుటుంబం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు గ్రామంలో గ్రామ కమిటీతో పాటు అనుబంధ విభాగలకు కమిటీలు రూపొందించే కార్యక్రమంలో పాల్గొని, నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో గెలుప లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడు మాదిరిగా పనిచేయాలని ఆమె కోరారు. చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధి చిత్రపటంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కనబడతాయి అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆమె రాకతో మహిళలు, పెద్దలు పూలతో, హారతులతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి ఆనంతం, జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, నియోజకవర్గం మేధావుల అనుబంధ అధ్యక్షులు ఎం.వీ.ఎస్.ఎన్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ అధికారుల శ్రీను బాబు, మాజీ సోసైటీ చైర్మన్ చందక గురునాయుడు, గ్రామ సర్పంచ్ బాణాన భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ బాణా న రామరత్నం, వైస్ సర్పంచ్ కంది ఈశ్వరరావు, రౌతు పైడిరాజు, ప్రభాత్ కుమార్, మండలానికి చెందిన ఎంపీటీసీ లు సర్పంచులు, ముఖ్య నాయకులు, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి లేని భారతదేశం కావాలి

బొబ్బిలి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఆకలి లేని భారతదేశము లక్ష్యంగా ఆల్ ఇండియా ప యామి ఎన్సానియత్ ఫోరం అఖిలభారత మానవతా సందేశ సమితి బొబ్బిలి యూనిట్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద 300 మందికి ఆదివారం మధ్యాహ్న భోజనం అందజేశారు. ప్రతిరోజు దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు తమ సమితి చేస్తుందని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు హాఫీజ్ అబుల్ కలాం జామ మసీదు కమిటీ అధ్యక్షులు భాష వృధా కమిటీ అధ్యక్షులు రఫీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ ఖాన్ బాబ్జి హమీద్ ఇంతియాజ్ జావిద్ భాష షఫీ షహేన్షా బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఉన్న పాలన అందించాం

బొబ్బిలి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



బొబ్బిలి మండల పరిషత్ ఆధ్వర్యంలో ప్రస్తుత పాలకవర్గం అందరికీ అందుబాటులో ఉన్న పాలన కల్పించాం అని ఎంపీపీ ఎస్. లక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మండల సాధారణ సమావేశం ఎంపీపీ ఎస్. లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీవో పి. రవికుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా విద్యుత్ శాఖ పై పలువురు ప్రజాప్రతినిధులు ఏ కరువు పెట్టారు. మూడు మాసాలైనా విద్యుత్ సమస్యపై పరిష్కారం చూపలేదని చింతాడ తదితర గ్రామాల ప్రజాప్రతినిధులు సంబంధిత జె ఈ పై ప్రశ్నల వర్షం కురిపించారు. ఏఈ వేణు మాట్లాడుతూ వాటిపై తక్షణమే చర్యలు తీసుకుంటానని అన్నారు.. పారాది తదితరు గ్రామాలు ఉపాధి హామీ పనుల ద్వారా చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని ఏపీవోను అడిగారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# వీరభద్రస్వామి ఆలయంలో మహా శివ రాత్రి కి ప్రత్యేక పూజలు ..శ్రీ హరి శర్మ

లక్క వరపు కోట ఫిబ్రవరి 8 ప్రభాత వార్త



లక్కవరపు కోట మండల కేంద్రం లో గల శ్రీ భద్ర కాళీ సమేత వీరబద్ర స్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన పూజారి, వేద పండితులు అక్కాజోస్యుల శ్రీ హరి శర్మ తెలిపారు. 26 ఏళ్ళ గా ఆలయంలో మహా శివ రాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఈ ఏడాది 27 వ శివరాత్రి ఉత్సావాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మూడు రోజులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 13 వ తేది శుక్రవారం శరవణభవ సమేత సంపత్ వినాయకునికి ప్రత్యేక అర్చన, శ్రీ సూక్త హోమం, 108 మారేడు దళములు తో అర్చన, 14 వ తేది శనివారం సుదర్శన హోమం అలాగే లలితా సహస్ర నామ పారాయణం, 15 వ తేది ఆదివారం మహా శివ రాత్రి సందర్భంగా సామూహిక రుద్రాభిషేకాలు, అన్నాభి షేకం( 50 కేజీ ల అన్నం తో అభిషేకం ), మధ్యాహ్నం దాతల సహకారం తో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే సాయంత్రం దీపార్చాన గ్రామ ప్రదక్షిణ, హరే రామ సంకీర్తనలతో రాత్రి 10 గంటలనుంచి నక్షత్ర లింగములకు 108 కళశములతో అభిషేకం నిర్వహించడం జరుగుతుందని శ్రీ హరి శర్మ తెలిపారు. మహా శివునికి ప్రీతి పాత్ర మైన ఈ కార్యక్రమంలో పాల్గొని మహా శివుని కృప కి పాత్రులు కావాలని భక్తులకు పిలుపు ఇచ్చారు.

# అరసాడ అభివృద్ధి పనులకు రూ.56 లక్షలు మంజూరు

బలిజిపేట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



బలిజిపేట మండలం అరసాడ గ్రామ అభివృద్ధి పనులకు సుమారు 56 లక్షలు నిధులు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మంజూరు చేశారు. ఎంఎల్ఏ బోనెల విజయ్ చంద్ర కృషితో అరసాడ గ్రామానికి ఉపాధి హామీ పథకం నిధులతో 56 లక్షల విలువగల సిసి రోడ్లు, సిసి డ్రైన్లు మంజూరు అయ్యాయి. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రని ఆదివారం అరసాడ గ్రామ టిడిపి నాయకులు, పెద్దలు గొల్ల సింహాచలం నాయుడు, మారిశెర్ల చిన్నమనాయుడు, కళ్ళెంపూడి సింహాచలం, రెడ్డి సత్యనారాయణ కలిసి అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజల సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. టిడిపి నెల్లిమర్ల కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముగ్గురు లబ్దిదారులు మల్యాడ కు చెందిన అంబల్ల అప్పలనారాయణమ్మ కు 25,116 రూపాయలు, జరజాపు పేటకు చెందిన సుంకరి రమణమ్మకు 45,805 రూపాయలు, పూసపాటి పాలెం గ్రామానికి చెందిన తాళ్లపూడి సూర్యనారాయణకు 30,000 రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కులను బంగారు రాజు తన చేతుల మీదుగా అందజేశారు. ముగ్గురు లబ్దిదారులకు సుమారు లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ ,రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు , జిల్లా అధికార ప్రతినిధి తాడ్డి సత్యన్నారాయణ , నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యన్నారాయణ , నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ కాళ్ళ సత్యవతి , జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రౌతు స్వామినాయుడు , జిల్లా టిడిపి ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు కాళ్ళ రాజశేఖర్ , ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న , మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి చందక గౌరీ ,ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగా రావు డిమాండ్

బలిజిపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



తిరుపతి లడ్డుకి ఉపయోగించే నెయ్యిలో ఎలాంటి కల్తీ లేదని కోర్టు స్పష్టం చేసినా, ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రజలను తప్పుదారి పట్టిస్తూ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై బురద జల్లుతున్నారని, తక్షణమే కూటమి ప్రభుత్వ పెద్దలు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు డిమాండ్ చేశారు. స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కలియుగ దైవమైనటువంటి శ్రీ వెంకటేశ్వర లడ్డు విషయంలో ఆవు నెయ్యి బదులు కల్తీ నెయ్యి, పశువుల కొవ్వు కలిపి గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కల్తీ జరిగిందని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చేస్తున్న ఆరోపణలు ఎంత మాత్రం వాస్తవం కాదని జోగారావు స్పష్టం చేశారు. ఈ విషయంపై సి.బి.ఐ దర్యాప్తు చేసిందని, నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని కోర్టు కూడా తేల్చి చెప్పిందని ఆయన అన్నారు. ప్రజల యొక్క మనోభావాలు దెబ్బతినే విధంగా కూటమి ప్రభుత్వ పెద్దలు వ్యవహరిస్తున్నారని జోగారావు విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బహిరంగ క్షమాపణ చెప్పాలని, వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని జోగారావు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించట్లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బలిజిపేట మండల వైయస్సార్ అధ్యక్షులు పాలవలస మురళి, జడ్పిటిసి అలజంగి రవికుమార్, వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, ఎంపీటీసీ సభ్యురాలు గుల్ల ప్రభావతి, వైయస్సార్ తప్పిటి ప్రసాద్ కురిటి మోహన్రావు, వెంకటరమణ, శ్రీరామ్ మూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం అందజేత

కొత్తవలస, ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త)



కొత్తవలస మండలం చిన్నిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల కుటుంబానికి ముఖ్య అనుచరుడైన వనము ఈశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన దృష్ట్యా మృతునికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ బీమా వలన లభించిన ఐదు లక్షల రూపాయల బీమా సొమ్ము మొత్తాన్ని స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తన చేతుల మీదుగా ఆదివారం మరణించిన వ్యక్తి కుటుంబీకులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యులకు ఉన్న బీమా సదుపాయం ఇటువంటి కష్ట సమయాల్లో కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, మండల పార్టీ అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్ కోళ్ల వెంకట రమణ, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు చిన్నరాము, చిన్నిపాలెం టీడీపీ నాయకులు పైడిరాజు, వెంకట సత్యం, సన్యాసి నాయుడు, అప్పల నాయుడు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత దిశగా గ్రామ సంఘాలు పనిచేయాలి

గరివిడి ఫిబ్రవరి,8 ప్రభాతవార్త



మహిళా సంఘాలు సాధికారత దిశగా పనిచేయాలని వెలుగు చీపురుపల్లి నియోజకవర్గ ప్రత్యేక అధికారి సీతారామయ్య అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశాలు నిర్వహణ, రికవరీలు తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో గరివిడి మండల ఏ పి ఎం ధనలక్ష్మి, గ్రామ సంఘాల అధ్యక్షులు, సి సి లు, వి ఓ ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతికూల భావాలు విడిచిపెట్టడమే నిజమైన భక్తి

## ఏఎంసీ మాజీ చైర్మెన్ అంబళ్ల శ్రీరాములనాయుడు -ఒమ్మిలో శివరాత్రి సందర్భంగా శాంతి జెండా ఎగురవేత

నెల్లిమర్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ప్రతికూల భావాలను విడిచిపెట్టి సన్మార్గంలో నడుచుకోవడంలోనే నిజమైన భక్తి దాగి ఉందని ఏఎంసీ మాజీ చైర్మెన్, వైఎస్సార్సీపీ సీనియర్ నేత అంబళ్ల శ్రీరాములనాయుడు అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో శివరాత్రిని పురస్కరించుకొని బ్రహ్మకుమారీస్ ధ్యాన మందిరంలో ఆదివారం శాంతి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి అనేది కేవలం ఉపవాసం, పూజలకే పరిమితం కాకుండా మనసును పవిత్రంగా మార్చుకునే రోజు అని పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ సంస్థ బోధించే రాజయోగ ధ్యానం ద్వారా మనస్సు శాంతిగా మారి సన్మార్గంలో నడిచేందుకు అవకాశం ఉందన్నారు. రోజులో కొద్ది సమయం మౌనంగా ధ్యానం చేయడం వలన కుటుంబంలో,సమాజంలో శాంతి పెరుగుతుందని చెప్పారు. శివుడి ఆరాధనే కాకుండా, శివ పరమాత్ముని శుభ లక్షణాలను జీవితంలో అనుసరించాలని సూచించారు. కోపం, అసూయ, భయం, ద్వేషం, వంటి ప్రతికూల భావాలను విడిచిపెట్టి ప్రేమ, శాంతి, సత్యం, సహనం వంటి విలువలను అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ రీజనల్ ఇన్చార్జ్ శశికళ, ప్రతినిధులు దేవి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్ట్ సిటీ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

విజయనగరం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ఫోర్ట్సిటీ పాఠశాలలో 14వ వార్షికోత్సవ వేడు కలు రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. ముఖ్యంగా విద్యార్థులు నైతిక విలువలు అంశంపై ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నీతి, నిజాయితీ, గౌరవం, దయ, బాధ్యత మొదలగు మానవ విలువలు ద్వారా మనకు మంచి వ్యక్తిత్వం వస్తుందని, జీవితంలో విజయం సాధించడానికీ సహాయపడతాయని, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు మాటలు వినటం ద్వారా విద్యార్థులలో విలువలు పెంపొందుతాయని విద్యార్థులు నాటికలు, నృత్యాల ద్వారా చక్కగా వివరించారు.. పోర్ట్ సిటీ పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు (శివ) మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు యోగా, పిరమిడ్స్, తైకాండో మొద లగునవి విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చి ప్రదర్శించారన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శనలు, వివిధ సంస్థల వారు నిర్వహిస్తున్న వివిధ రకములైన పోటీలు తదితర అంశాలలో తమ ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. అకాడమిక్ టాపర్స్, శతశాతం, హజరు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. నృత్యాలు, నాటికలు అందరినీ ఆకర్షించుకున్నాయి. చిన్నారుల నృత్యప్రదర్శన ముఖ్యంగా అందరినీ ఆకర్షించుకుంది. ఈ వార్షికోత్సవంలో పాల్గొన్న వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రొయినాఖాన్ డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవం విజయవంతం కావడానికి శిక్షణ ఇచ్చి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికీ, ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు సహకరించిన విద్యార్థుల తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# ప్రభుత్వం గుర్తించని సమగ్ర శిక్ష ఉపాధ్యాయుల సేవలు

రామభద్రపురం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సమగ్ర శిక్ష పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లుగా సర్వీసులో చేరి 13 ఏళ్లయినా సర్వీస్ విషయంలో నియమ నిబంధనలు అమలు కాక తాము తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని పి టి ఐ యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ ఎం. వెంకటరమణ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాళ్ల సురేష్, సిహెచ్ శేఖర్ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. రామభద్రపురంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, తమ నియామక సమయంలో పాఠశాలల పనివేళలో విధులు నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చినా రెండేళ్ల అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒక్క పూట పనిచేయాలని మెమో జారీ చేశారన్నారు. ఈ రెండింటిలో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, రెండు పూటలా ఒక పూటా అన్నది రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా అధికారులు అమలు చేస్తున్నారని అన్నారు. పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ అన్నది తమ యొక్క డిజిగ్నేషన్ కాగా, పార్ట్ టైం ఉద్యోగులుగా పరిగణిస్తున్నారని దీనివలన తమ వేతనము ఇతర సౌకర్యాలు అమలు చేయ దంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. పాఠశాలలలో రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా కనీస వేతనానికి కూడా నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ డెసిగ్నేషన్ ఒకేషనల్ టీచర్ గా మార్చాలని గత 13 ఏళ్లుగా జిల్లా రాష్ట్రస్థాయి అధికారులు, ప్రభుత్వ పెద్దల వద్ద మొర పెట్టుకుంటున్న ఫలితం లేకపోతోందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను రెగ్యులర్ ఉపాధ్యాయులు గానే పరిగణించాలని, డిజిగ్నేషన్ మార్చాలని తీర్పునివ్వడం జరిగిందని, దీనిని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 73 ద్వారా ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చినా ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. ఇటీవల విజయనగరం జిల్లా ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పి టిఐలు రెండు పూటలా విధులు నిర్వహించాలని ఆర్జేడి మౌఖిక ఆదేశాలు ఇచ్చారని, అందుకు సంబం ధించిన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఆర్జేడికి మెమోరాండం కూడా ఇచ్చామన్నారు. దీనివలన జిల్లాలో అన్ని పాఠశాలల్లో ఒకే విధంగా అమలు కాక ప్రధాన ఉపాధ్యాయులు పీటీఐల మధ్య వివాదాలు తలెత్తుతున్నా యని, కారణంగా ప్రతి నెల జీతం కోసం ఇచ్చే డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వడంలో పలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆక్రమించుకున్న వాళ్ళదే హవా?

## ప్రభుత్వ స్థలం ఉన్నంత వరకు నిర్మాణాలు చేపట్టాలి



మక్కువ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

మండల కేంద్రం మక్కువలోని ప్రధాన రహదారి విస్తరణ పనుల దృష్ట్యా రెవిన్యూ శాఖ రోడ్డుపై సర్వే నిర్వహించింది. అయితే రోడ్ల పైన చిరు వ్యాపారులు, బళ్ళు షాపులు పెట్టుకొని జీవనం సాగిస్తున్న షాపు ముందు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు స్థలం కు ఆక్రమించు వారు కూడా చిరు వ్యాపారులు వద్ద అద్దె వసూళు చేపడుతుండడం పై విమర్శల తీవ్ర స్థాయిలో వస్తున్నాయి. ప్రభుత్వ స్థలం ఉన్నంతవరకు రోడ్డు విస్తరణ పనులు చేపడితే రోడ్ల పైన నిర్వహిస్తున్నటువంటి చిరు దుకాణదారులు కూడా లాభపడే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం ఇదివరకే ఎక్వైర్ చేసిన రోడ్డు మొత్తం వెడల్పు చేస్తే చిరు వ్యాపారులకు కూడా ప్రయోజనం కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇటు మజ్జి గౌరమ్మ గుడి నుండి నది వంతెన వరకు, ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న బైరి సాగరం గట్టు కూడా ఆక్రమణకు గురైన విషయం తెలిసిన విషయమే. ఆక్రమించుకున్న వారు దుకాణాలను అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. అయితే రహదారి ఇదివరకే ప్రభుత్వం సేకరించిన మొత్తం స్థలం రోడ్ల విస్తరణ జరిగినట్లయితే చిరు వ్యాపారులకు కూడా ప్రయోజనం కలగనుందనేది చిరు వ్యాపారస్తుల మాట. రోడ్ల పైన నిర్వహిస్తున్నటువంటి వ్యాపారాలు కు ప్రభుత్వం ఎటువంటి పన్ను వసూలు చేపట్టకపోయినా దుకాణదారులు రోజుకు కొంత మొత్తం వసూళ్లు చేపట్టడం చిరు వ్యాపారాలు సాగించే వరకు కూడా కొంత ఆర్థిక భారంగా ఉంది. అయితే రోడ్డు పూర్తిగా వెడల్పు చేయటం వలన చిరు వ్యాపారస్తులు పైన ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉంది. రోడ్లపైన అంగడులు నిర్వహిస్తున్న వారికి కూడా ప్రయోజనం కలగనుంది. ప్రభుత్వం చిరు వ్యాపారస్తులను దృష్టిలో ఉంచుకొని మొత్తం ప్రధాన రహదారి అంతా సమానంగా రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని పలువురు చిరు వ్యాపారస్తులు కోరుకుంటున్నారు. వారి జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూపాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ బడి బలోపేతానికి నడుం బిగించిన ఉపాధ్యాయ లోకం

గరివిడి ఫిబ్రవరి,8 ప్రభాత వార్త

ప్రభుత్వ బడిని కాపాడుకునేందుకు ఉపాధ్యాయలోకం నడుం బిగించింది. ప్రభుత్వ విద్యే ముద్దు అంటూ వారు నినదిస్తూ ప్రజల్లోకి పురోగమిస్తున్నారు.మన ఊరి బడిని మనమే కాపాడుకుందాం అనే నినాదంతో జనం లోకి అయ్యవార్లు వెళుతూ ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని అభ్యర్థిస్తూ ఉన్నారు. ప్రతీ గడప ఎక్కి తల్లిదండ్రులను చైతన్య పరుస్తూ ప్రభుత్వ బడులు బలోపేత బాధ్యతను తమ భుజస్కంధాలపై వేసుకుంటూ పయనిస్తూ ఉన్నారు. పాఠాలు చెప్పే బాధ్యతే కాదు,బడులు కాపాడుకొని బాధ్యతగా తమ విధులు నిర్వహిస్తూ ముందుకు సాగడం ముదావహం. యూటీఎఫ్ నాయకత్వం నేతృత్వంలో అన్ని బడుల్లోను పిల్లలకు చేర్పించే బాధ్యత తీసుకొని ప్రత్యేక ఎన్రోల్మెంట్ చేపట్టే కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిమగ్నమవడం ఎంతైనా వారి నిబద్ధత తకు నిలువటద్దంగా పేర్కొనక తప్పదు. 'ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల ను చేర్పిద్దాం...ఊరి బడిని కాపాడుకుందాం' అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించే బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడం వారి అంకిత భావానికి నిదర్శనం గా పేర్కొనవచ్చు. ఉపాధ్యాయులు చేసే బృహత్తర కార్యక్రమం సఫలీకృతం అయ్యేవిధంగా సాగాలని అభిలషిద్దాం. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతో కళ కళ లాడాలని ఆకాంక్షిద్దాం.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం

## ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తమ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల లోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పలువురు స్థానికల నుంచి పలు సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకోవాలని ద్వారా ఆ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత లేదా సామాజిక ప్రయోజనకరమైన సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ ,రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు ,పార్లమెంట్ అధికార ప్రతినిధి తాడ్డి సత్యన్నారాయణ ,నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యన్నారాయణ ,నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ కాళ్ళ సత్యవతి , ఎస్సీ సెల్ అధికార పార్టీ పోతల రాజప్పన్న, పార్లమెంట్ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు కాళ్ళ రాజశేఖర్ , బొంతు వెంకటరమణ, మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లం శ్రీనివాస్ ,పార్లమెంట్ కార్యదర్శి చందక గౌరీ , పార్టీ నాయకులు పంచాది జగన్నాథం, లెంక సన్యాసిరావు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 12న దేశవ్యాప్త సమ్మె విజయవంతం చెయ్యాలి



సీతంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

కార్మికుల, రైతాంగ హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న తలపెట్టిన సమ్మెను విజయవంతం చెయ్యాలని సిఐటియు మన్యం జిల్లా అధ్యక్షులు ధావాల రమణారావు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కులకు భంగం కలిగించే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, రవాణా రంగంలో పెంచిన టోల్ గేట్, ఇన్సూరెన్స్, ఫిటినెస్ చార్జీలు తగ్గించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, డిమాండ్ చేశారు. ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రైతాంగ పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, నిత్యావసర సరుకుల ధరలు, కరెంటు చార్జీలు తగ్గించాలని కోరారు. పాత చట్టం ఉపాధి హామీని అమలుచేసి 200 రోజుల పనిదినాలు, రోజు వేతనం 600 చెల్లించాలని, కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా పంట రుణాలు, పంట నష్టపరిహారం చెల్లించాలనే ప్రధాన డిమాండ్లపై ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె చేయాలని 11 కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాలు,వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా నిర్ణయించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.కాంతారావు.ఎన్ రాయ్ భారీ,కె.ఉష,ఏ.బుజ్జమ్మ, బి.చామంతి, బి.గౌరమ్మ, ఎస్.సంతు, పి.రమాదేవి, టి.అంజలి, వరలక్ష్మి, సావిత్రి, సుశీల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల బలోపేతానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట

సంతకవిటి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల బలోపేతానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. అందులో భాగంగా సంతకవిటి మండలం చిత్తారపురం గారన్నాయడుపేట రహదారి గుంతలతో ప్రజలను ఇబ్బంది పెడుతున్న అధ్వాన స్థితిని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు, చిత్తారపురం పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకులు రాకోటి సత్యమూర్తి ప్రత్యక్షంగా కలిసి వివరించారు. ప్రజల సమస్యపై వెంటనే ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించినందుకు ప్రజలు హర్షం వెలిబుచ్చి అనందం వ్యక్తపరస్తూ టీడీపీ హయాంలోనే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అనందపడుతూ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు, కొల్ల అప్పలనాయుడుకు ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు..

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :

ఈ నెల 12న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంతు ఈశ్వరరావు తెలిపారు. ఆయన ఆదివారం స్థానిక రైతు బజారు నుంచి కొత్తపేట జంక్షన్ వరకు సిఐటియు మండల న్యాయకులు, కార్మికులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్మికుల సమస్యలపై చేస్తున్న సమ్మెలో కార్మిక వర్గాలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. సిఐటియు మండలం నాయకులు గొండు నీలన్న, బోర శ్రీను, సీపాన నర్సింహులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జయకృష్ణ చొరవతో తూడికి కొత్త విద్యుత్తు లైన్లు

### ఆనందం వ్యక్తం చేస్తోన్న గ్రామ ప్రజలు



వీరఘట్టం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చొరవతో తమ గ్రామానికి ప్రత్యేకంగా విద్యుత్ లైన్‌లు ఏర్పాటు చేసారని, ఇందుకు తామంతా ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని మండలం లోని తూడి గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద, జనసేన నాయకులు రౌతు నవీన్ కుమార్ మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే తమ గ్రామానికి కొత్తగా విద్యుత్ స్తంభాలతో పాటు, లైన్లను ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే జయకృష్ణకు తాము ఎప్పుడు రుణపడి ఉంటామని ఆయన అన్నారు. దీనివల్ల తమ గ్రామానికి నాణ్యమైన విద్యుత్తు అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే సీపీస్పీ రోడ్డు నుండి పివిఆర్ పురం గ్రామం వరకు విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తే రాత్రి వేళల్లో కూడా ప్రజలకు, ప్రయాణికులకు, పొలాలకు వెళ్లే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే తమ గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, తమ గ్రామ ప్రజలు ఆయన వెంటే ఉంటూ ఆయనతోనే పయనిస్తామని నవీన్ కుమార్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతోనే తమ గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆయన గుర్తు చేశారు.

## కట్యాచార్యులపేట శివాలయానికి సీఎంఆర్ రంగులు



ఆమదాలవలస, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

కట్యాచార్యులపేట గ్రామంలో ఉన్న శివాలయానికి విశాఖ సిఎంఆర్ సంస్థ రంగులు వేశారు. ఫిబ్రవరి 15న మహా శివరాత్రి సందర్భంగా దేశంలోని శివాలయాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో సైతం శివాల యాలను తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగా ఆము దాలవలస మండలంలోని కట్యాచార్యులపేటలో ఉన్న ఉమా రుద్ర కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంను రంగులు వేయుటకు విశాఖపట్నంలోని సీఎంఆర్ గ్రూప్ సభ్యులు ముందుకు రావడంతో గత రెండు రోజులుగా రంగులు అలంకరణతో వేశారని గ్రామ సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు ఆదివారం తెలిపారు. అలాగే శివాలయానికి గ్రామానికి చెందిన భక్తులతో పాటు పరిసర గ్రామ ప్రజలు విరివిగా మహాశివరాత్రి సందర్భంగా పూజలు చేసుకోవాలని సర్పంచ్ రామచంద్రరావు కోరారు.

## రక్తదానం నిరంతర ప్రక్రియగా కొనసాగాలి

### జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు



వీరఘట్టం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

రక్తదానం నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, కేవలం శిబిరాలకే పరిమితం కాకుండా ఉంటే మరింత రక్తాన్ని సేకరించి ఎక్కువ నిలవలు ఉండేందుకు అవకాశం ఉంటుందని శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గర్భాను సత్తిబాబు అన్నారు. ఆదివారం హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రం పాలకొండలోని కేశవ సాయి (సాహితీ కాలేజ్) జూనియర్ కాలేజ్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆపదలో ఉన్నవారికి రక్తం చాలా అవసరమని, అటువంటి రక్తదానం శిబిరాన్ని నేడు నిర్వహించడం చాలా గొప్ప కార్యక్రమమని ఆయన కొనియాడారు. ఎవరికి ఎక్కడ రక్తం కావాలన్నా అక్కడ మా జనసేన నాయకులు, జన సైనికులు, వీరమహిళలు అండగా ఉంటారని ఆయన అన్నారు .ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడమే మా జనసేన లక్ష్యమని ఇది మా నాయకుడు పవన్ కళ్యాణ్ నేర్పిన బాట అని ఆయన గుర్తు చేశారు. రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని, భారీ సంఖ్యలో రక్తదాతలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషమని అన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారందరికీ జనసేన పార్టీ తరపున జన సైనికుల తరుపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ రవీంద్ర కుమార్, హెల్పింగ్ హాండ్స్ రాష్ట్ర అధ్యక్షులు యువర్న శేఖర్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు వి.రాజశేఖర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.పద్మరాజు, రెడ్ క్రాస్ సభ్యులు చైతన్య, సత్యనారాయణ, ఉమాశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరమణ, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు సంతోష్, రమేష్, శంకర్, కృష్ణ సురేష్‌తోపాటు ఏరియా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల కలలకు మన్య ప్రగతి తోడ్పాటు



సీతంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

మారుమూల ప్రాంతాల్లోని గిరిజన విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చే లక్ష్యంతో సామరెల్లి పంచాయితీ పరిధిలో ఉన్న సిది గ్రామానికి చెందిన మన్య ప్రగతి స్వచ్ఛంద సంస్థ అద్భుతమైన ముందడుగు వేసింది. ఆదివారం సీతంపేట మండలం సామరెల్లి బాలికల ఆశ్రమ పాఠశాల దోనుబాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్ సదస్సు విద్యార్థులలో నిర్వహించారు. ఆశయం నుండి సాధన దిశగా విద్యార్థులలో నూతనోత్తేజాన్ని నింపింది. ఐఐటీ పూర్వ విద్యార్థులు ప్రముఖ విద్యావేత్తలు హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి డా.సల్లా ఆసిరి నాయుడు తన 22 ఏళ్ల అనుభవంతో సైన్స్, ఫార్మసీ పారిశ్రామిక రంగాల్లో అవకాశాలను వివరించారు. శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భాషా నైపుణ్యం వ్యక్తిత్వ వికాసం 25 ఏళ్ల బోధనా అనుభవం కలిగిన డా. రాకోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రపంచ వేదికలపై రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ ఆంగ్ల భాషా పరిజ్ఞానం ఎంత అవసరమో నొక్కి చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలు సమాజ మార్పులో పోషిస్తున్న పాత్రను దిలీప్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డా.గేదెల రవి, డా.బిడ్డిక నిరోష, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆరిక భాస్కరావు, సుకుమార్, గేదెల జనార్దన రావు, మీనక ఉమా మహేశ్వరావు, మూటక అప్పల నాయుడు, మండంగి అనిల్, నిమ్మక కోటి, గేదెల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పూరీ, భీమవరం జట్లు విజయం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

వెచ్చా జయంతి స్మారక అంతరాష్ట్ర క్రికెట్ పోటీలో భాగంగా పూరి మరియు బిసం కటక్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో భాగంగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బిసం కటక్ నిర్ణీత 20ఓవర్లలో 132 పరుగులకు 6 వికెట్లు కోల్పోయింది. అనంతరం పూరి జట్టు 17 ఓవర్లలలో 5 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. అంపైర్‌లుగా షాను మన్మథ వ్యవహరించారు. పూరి బ్యాట్స్‌మెన్ శుభం 44 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో నరసన్నపేట భీమవరం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో భాగంగా నరసన్నపేట టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా నిర్ణీత 20 ఓవర్లులో భీమవరం జట్టు 159 పరుగులకి 6 వికెట్లు కోల్పోయింది. నరసన్నపేట జట్టు 115 పరుగులకు అలౌట్ అయ్యారు. భీమవరం జట్టు గెలుపొందింది. బౌలర్ నాగేంద్ర 4 వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. మ్యాచ్ కేశవరావు, కాళ్ళ దిలీప్, బత్తిన కృష్ణయ్య, షేక్ మున్నా ఆధ్వర్యంలో జరిగింది.

## మంత్రి దృష్టికి తిలారు సమస్యలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :

తిలారు పంచాయతీలోని సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణతో పాటు ప్రంచాయతీ ప్రజలు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఆదివారం తిలారు గ్రామం మీదుగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రైవేటు కార్యక్రమానికి వెళ్తుండగా మంత్రిని చూసి పలకరించి మంత్రితో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తిలారు పంచాయతీ సమస్యలపై మంత్రికి వివరించారు. త్వరలో పంచాయతీకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆయనతో పాటు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఉన్నారు.

## తెలుగు ప్రజల సంక్షేమానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

రాయపూర్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను స్వయంగా వాటికి పరిష్కారం కోసం తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో స్థిర నివాసం ఏర్పరచుకున్న తెలుగు ప్రజల సమస్యలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరి స్తానని, అలాగే ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రితో చర్చించి శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారి అభివృద్ధి, సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రవికుమార్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రవికుమార్‌కు రాయపూర్‌లోని తెలుగు సంఘాలు భారీ ఎత్తున, అత్యంత ఘనంగా సన్మానించారు. వివిధ సంఘాల ప్రతినిధులు, పెద్దలు ఎమ్మెల్యే రవి కుమార్ సేవలను కొనియాడుతూ, తెలుగు ప్రజల పట్ల ఎమ్మెల్యే చూపుతున్న చిత్తశుద్ధికి కృతజ్ఞతలు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ కళింగ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గౌరీ శంకర్, రాయపూర్ కళింగ సంఘం అధ్యక్షుడు సనపల జగదీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి హిమగిరి, ఆంధ్రా సంఘం అధ్యక్షుడు జి.స్వామి, టి డబ్ల్యూ ఎస్ అధ్యక్షుడు టి.గోపి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం అయ్యప్ప, షోలాపూరి మత కమిటీ సభ్యుల, కళింగ, ఆంధ్రా సంఘాల కమిటీ సభ్యులు, తెలుగు ప్రజలు పాల్గొన్నారు.

## గొదలాంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం గొదలాం గ్రామంలో ఈ నెల 12నుంచి 14వరకు రాష్ట్ర స్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో వెలసిన శ్రీ నందన్న 59వార్షికోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మ్యాట్‌పై నిర్వహిస్తున్న ఈ పోటీలలో గెలుపొందిన టీమ్‌లకు ప్రథమ బహుమతి కింద రూ.50 వేలు నగదుతో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతిగా రూ.30వేలు నగదు షీల్డ్, తృతీయ బహుమతిగా రూ.20వేలు నగదు షీల్డ్ అందించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే చతుర్థి బహుమతిగా రూ.15 వేలు నగదుతో పాటు షీల్డ్ అందిస్తామన్నారు. అలాగే బెస్ట్ రైడర్ బెస్ట్ డిఫెండర్ బెస్ట్ ఆల్ రౌండర్‌కు కూడా షీల్డ్ బహుమతులు అందజేస్తామని అందులో పేర్కొన్నారు. ఈ పోటీలలో క్రీడాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ ప్రతినిధులు అడ్డి తిరుపతిరావు సోదరులు, గ్రామస్తులు కోరారు.

## ప్రతిభకు పట్టాభిషేకం

### కొత్తూరు విద్యార్థికి రెండు బంగారు పతకాలు .. ఎన్ఐటి గోవా స్వర్ణ పతక విజేత యర్లంకి మనోజ్ కుమార్



కొత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

కష్టపడి చదివితే పేదరికం అడ్డు కాదని నిరూపించాడు కొత్తూరుకు చెందిన యర్లంకి మనోజ్ కుమార్. గోవాలోని ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గోవాలో ఎం.టెక్ పూర్తి చేసిన ఆయన, ఏకంగా రెండు బంగారు పతకాలను సాధించి తన సొంత ఊరికి, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచారు. అణు శాస్త్రవేత్త అనిల్ కకోద్కర్ చేతుల మీదుగా పురస్కారం ఈ నెల 6వ తేదీ (శుక్రవారం) గోవా ఎన్.ఐ.టి.లో జరిగిన స్నాతకోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రఖ్యాత అణు శాస్త్రవేత్త, భారత అటామిక్ ఎనర్జీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ అనిల్ కకోద్కర్ చేతుల మీదుగా మనోజ్ ఈ పతకాలను అందుకున్నారు. ఎం.టెక్ విభాగంలో 10.00కి 9.36 సీజీపీఏ సాధించి అగ్రస్థానంలో నిలిచినందుకు ఒక పతాకం రాగా 2025 బ్యాచ్‌లోని అన్ని విభాగాల్లో కలిపి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఇంకో పతాకాన్ని సాధించారు.

**శ్రమకు లభించిన గుర్తింపు..**

మనోజ్ తండ్రి యర్లంకి కూర్మారావు ఒక రైస్ మిల్లులో హమాలీగా పని చేస్తుండగా, తల్లి గృహిణి. రెక్కాడితే గానీ డొక్కాడని స్థితిలో ఉన్నప్పటికీ, కుమారుడిని ఉన్నత చదువులు చదివించారు. తల్లిదండ్రుల కష్టాన్ని కళ్ళకు హత్తుకున్న మనోజ్, క్రమశిక్షణతో చదివి ఈ స్థాయికి చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఇంజనీర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మనోజ్ సాధించిన ఈ విజయం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు కొత్తూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

## మహిళలు పారిశ్రామ వేత్తగా ఎదగాలి ..జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ చిరంజీవి



వంగర ఫిబ్రవరి 8 ప్రభాత వార్త

మహిళా సంఘాల్లో ఉన్న ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి సంస్థలు కృషి చేయాలని వెలుగు డి.ఆర్.డి.ఏ సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ. చిరంజీవి అన్నారు. ఆదివారం వంగర వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య ప్రెసిడెంట్ బెవర రామలక్ష్మి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారుఈకార్యవర్గ సమావేశంలో డిపిఎం చిరంజీవి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులకు శిక్షణలు ఇచ్చి నాయకత్వం, ఆర్థిక క్రమశిక్షణ పెంపొందించాలి. అలాగే బ్యాంక్ లింకేజ్, స్త్రీ నిధి, సిఐఎఫ్ మరియు ఉన్నతి రుణాలు అర్హత గల సభ్యులకు మంజూరు చేసి, రుణాలు వినియోగం పై అవగాహన కల్పించి జీవనోపాధి కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొనికొనేటట్లు కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వ మరియు ఇతర సంస్థలతో అనుసంధానం చేసుకొని సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలి. ఇక నుండి సభ్యులు చెల్లించిన పొదుపులు, అప్పులు చెల్లింపులు ఎవరు పైన ఆధారపడకుండా వారి లెక్కలు వారే చూసుకొనే విధంగా మన డబ్బులు మన లెక్కలు మొబైల్ యాప్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు లోనికి తీసుకు రావడం జరిగింది. అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించుటకు, పుస్తక నిర్వహణ పటిష్టంగా ఉండాటానికి ఈ- నారీ/సి ఆర్ పి వ్యూహం అమలు చేయడం జరుగుతుంది. అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రతి 10 సంఘాలకు ఒక ఈ-నారీ ను ఎంపిక చేయడం జరిగినది. అన్నారు. ఈ-నారీ/సి ఆర్ పి వ్యూహం అమలు చేయుటకు జిల్లాలో 3950 మంది ఈ నారీ లను 1578 మంది సి ఆర్ పి లను ఎంపిక చేయడం జరిగింది అన్నారు. డిజిటల్ ఆర్థిక లవాదేవీలపై మరియు యాప్ లపై అవగాహన కల్పించి ఆర్థిక క్రమశిక్షణ పై దృష్టి పెట్టడానికి అవసమైన చర్యలు తీసుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సమావేశం లో ఏపిఎం టి. మంగమ్మ, సీసీలు రాములు, తవిటయ్య, అప్పయ్య, రోహిణి, విమల తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు... జిల్లా ప్రజలు గమనించాలి ..జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



వీరఘట్టం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఈ నెల 9వ తేదీ అనగా సోమవారం పార్వతీపురం కలెక్టరేట్‌లోని నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే మంత్రులు, సెక్రటరీలు, హెచ్ఓడిల కాన్ఫరెన్స్ కారణంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని, ఎవరు అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు రాకూడదని తెలిపారు. కాన్ఫరెన్స్ నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో పిజిఆర్ఎస్ రద్దు చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి రోజంతా విజయవాడలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో మంత్రులు, సెక్రెటరీల కాన్ఫరెన్స్ జరుగుతుందని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, హెచ్ఓడిలు అందరూ కలెక్టరేట్‌లో హాజరవుతారని, డివిజన్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో డిఎల్డిఓ, డిఎల్పిఓ, ఇతర డివిజన్ స్థాయి అధికారులు ఆర్డీవో కార్యాలయం నుంచి హాజరు కావాలన్నారు. అదేవిధంగా మండలస్థాయి, మున్సిపాలిటీలలో సంబంధిత తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అందరు మండల స్థాయి అధికారులు ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో ఏదో ఒకచోట అందరూ హాజరు కావాలని తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులలో కూడా సంబంధిత సచివాలయ సిబ్బంది ఫిజికల్‌గా సంబంధిత సచివాలయంలోనే ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొనాలన్నారు. అందరు అధికారులు కూడా ఖచ్చితంగా వర్చువల్ విధానంలో ఈ కాన్ఫరెన్స్ లో హాజరు కావాలని పేర్కొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఇంటి పన్నులు చెల్లించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

పంచాయతీ రాజ్ కమీషనర్ ఆదేశాలు మేరకు దంత, సరియాపల్లి గ్రామ పంచాయతి ప్రజలు ఇంటి పన్నులు ఈ నెల 14 లోపు అందరూ చెల్లించగలరని పంచాయతీ కార్యదర్శి బోకర నరేష్ విజ్ఞప్తి చేశారు. నేటి నుండి 2025-2026 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు బకాయిలు ప్రతి రోజు, ఈ నెల 14 వ తేదీ వరకు గ్రామ సచివాలయం, గ్రామపంచాయతీ కార్యాలయంల నందు ఇంటి పన్నులు కట్టించుకోబడునని ఆయన తెలియజేశారు. చాలా వరకు ఇంటి పన్నులు చెల్లించి యున్నారు. కొంతమంది ఇంకనూ చెల్లించలేదు. ఈ రెండు పంచాయతీలోని ప్రజలు ఇంటి పన్నులు చెల్లింపులు విషయంలో సహకరించాలని ఆయన కోరారు.

## ఐటిడిఏ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

సీతంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

సీతంపేట ఐటిడిఏలో సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే మంత్రులు, సెక్రటరీలు, హెచ్ఓడిల కాన్ఫరెన్స్ కారణంగా రద్దు చేయడం జరిగిందని పీవో తెలిపారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలోని గిరిజన ప్రజలు అర్జీలు సమర్పించడానికి ఐటిడిఏకు రావద్దని పీవో కోరారు.

## జిల్లాలో కేంద్ర సంస్థలను ఏర్పాటు చేయాలి...

### ప్రజల నమ్మకాన్ని కేంద్ర మంత్రి కాపాడాలి : వైసీపీ సమన్వయకర్త చింతాడ

ఆముదాలవలస, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)



ఆమదాలవలస నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ తన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంటుకు సమర్పించిన కేంద్ర బడ్జెట్లో కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలు రాష్ట్రానికి వచ్చాయని వాటిని జిల్లాతో పాటు ఆముదాలవలస నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు. కింజరాపు కుటుంబానికి జిల్లా ప్రజలు ఎన్నో మాటలు గెలిపించారని జిల్లా అభివృద్ధి కోసం యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో కేంద్ర సంస్థలు ఏర్పాటు చేసి ప్రజల రుణం తీర్చుకోవాలని కోరారు. ఏ కుటుంబానికి దక్కని గౌరవం జిల్లా ప్రజలు మీకు అందించారని ఆ గౌరవంతోనే హాస్టల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ హ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్, యూనివర్సిటీ టౌన్షిప్, ఎడ్యుకేషన్ అండ్ రీచార్జ్ హబ్, ఆల్ ఇండి యా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద తదితర సంస్థలను ఏదో ఒకటి జిల్లాలో ఏర్పాటు చేసి ప్రజలకు భరోసా కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. కేంద్ర సంస్థలను రాష్ట్రంలో స్థాపనకు ప్రభుత్వం ప్రతిపాదించిందని అందులో జిల్లా క్లస్టర్‌ను చేస్తే వలసల నివారణ జరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఏదైనా ఒక సంస్థను ఈ జిల్లా భౌగోళిక పరిస్థితులకు అనుకూలమైనది ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థలు ఆమదాలవలస నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థల రావటం వలన, యువతకు, ప్రజానీకానికి ఉపాధి కల్పించే విధంగా ఉంటుందని, వలసలు వెళ్లే వారి సంఖ్య తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. శ్రీకాకుళం జిల్లాకు సుమారు 2,50,000 ఎకరాలకు సాగునీరు, లక్షలాది మంది ప్రజలకు తాగునీరు, కిడ్నీ ప్రభావిత వంతమైన ఉద్దానం ప్రాంతానికి ఇంటింటికి తాగు నీరు అందించే ప్రధాన జీవనాధారమైన వంశధార ప్రాజెక్టు ఒడిస్సా ప్రభుత్వంతో న్యాయపరమైన అడ్డంకులతో ముడిపడి ఉన్నందున ఈ జిల్లా రైతాంగం, ప్రజానికం తీవ్ర అన్యాయానికి గురవుతుందని వ్యాఖ్యానించారు. ఒడిస్సా ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని రామ్మోహన్ నాయుడు ను కోరారు. శ్రీకాకుళం జిల్లా ప్రజలు మీకు కల్పించిన అవకాశాన్ని సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు.

## శక్తి యాప్ వినియోగం పై అవగాహన



సోంపేట, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

సోంపేట గాంధీ మండపం సెంటర్ వద్ద శక్తి యాప్ అవగాహన కార్యక్రమం శక్తి టీం ఐదుగురు సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించారు శక్తి యాప్ ఉపయోగాలను ప్రయాణికులకు ప్రజలకు వివరించారు బాలిక మరియు మహిళా రక్షణకు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు అన్ని రకాల పోలీస్ సేవలకు శక్తి యాప్ ఉపయోగపడుతుందని టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా తక్షణ సహాయం అందుతుందని శక్తి టీం ఇన్చార్జ్ ఏ ఎస్ ఐ బైరాగి టీం సభ్యులు ధనలక్ష్మి వివరించారు.

## ఆర్గానిక్ వ్యవసాయం ఆరోగ్యానికి ఎంతో మేలు



వంగర ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

ఆర్గానిక్ పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు ఎటు వంటి రసాయన ఎరువులు వేయకుండా ప్రకృతి వ్యవసాయ పద్దతులలో పండించిన మామిడి పండ్లు నోటికి రుచి, మన వంటికి ఆరోగ్య మని రాజాం ఉద్యానవన శాఖ అధికారిని ఉమా మహేశ్వరి అన్నారు. వంగరమండలం కె.కొత్తవలస గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం రైతు పెంకి గౌరీశ్వర రావు ఆర్గానిక్ పద్దతిలో పండిస్తున్న మామిడి తోటలను ఆమె ఆదివారం పరిశీలించారు. ఆమె రైతు దగ్గర ఉండి మామిడి పూతకు నీమ్ ఆయిల్ స్ప్రే చేయించారు. ఉమాబారతి మాట్లాడుతూ రసాయనాలతో పండించిన పండ్లు ఆరోగ్యానికి హాని కల్గిస్తాయని రైతులు రసాయన ఎరువులు వేయ కుండా ఆర్గానిక్ పద్ధతుల్లో పంటలు పండించాలన్నారు. అలా ఆర్గానిక్ పద్ధతిలో పండించిన పంటలు మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తావని ఆయన అన్నారు.పెంకి గౌరీశ్వరరావు ప్రకృతి వ్యవసాయం రైతు జాతీయ రైతు నేస్తం అవార్డు గ్రహీతజాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఆర్గానిక్ పద్ధతలపై పండించిన మైసూరుమల్లిక బ్రౌన్ రైస్ గతేడాది నూటికి నూరు శాతం ప్రకృతి సేద్యంతో పండించిన పంట బియ్యం ఉన్నట్లు ఆయన తెలిపారు. గతపన్నెండేళ్ళుగా ప్రకృతిసేద్యం చేస్తు పొలంలో పండిన వరిపంట బియ్యం కావలసిన వారుఈ ఫోన్ నెం.కు 9849437471పఫోన్ చేసి ఆయను సంప్రదించాలనిఅన్నారు. ఆయనతోపాటు పింకీ చైతన్యకుమార్ పాల్గొన్నారు.

## ఊర్మిళ కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేతలు



కవిటి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)

మండలం సహ లాలపుట్టుగ పంచాయతీ మాజీ సర్పంచ్ గొనియా ఊర్మిళ శనివారం అనారో గ్యంతో మృతి మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఆదివారం ఇచ్ఛాపురం నియోజవర్గ సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్‌తో పాటు పలువురు వైసిపి నేతలు ఊర్మిళ కుటుంబీకులైన మాజీ సర్పంచ్ భగవాన్ ప్రధాన్, ప్రస్తుత సర్పంచ్ లక్ష్మీదేవి ప్రధాన్‌ను కలిసి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సహాలాలపుట్టుగ పంచాయతీలో నోకియా భగవాన్ ప్రధాన్ కుటుంబీకులు సుమారు 20 ఏళ్ల కాలం పాటు సర్పంచులు పదవులు అలంకరిస్తూ పంచాయతీ అభివృద్ధికి అనేక విధాలుగా సహాయపడటం విధితమే.


**CHANGE OF NAME**

I, THANGUDU BHARATH KUMAR (old name) S/o KRISHNA RAO aged about 42Years, R/o Door No 20-241/2, Pata State Bank Street, Narasannapeta Village ,Post and Mandal , Srikakulam District, A.P. State pin- 532421, Shall Henceforth I will be called as TANGUDU BHARATH KUMAR (New Name) for all purpose.

**CHANGE OF NAME**

I, THANGUDU KRISHNARAO (old name) S/o Narasimhulu aged about 74 Years,R/o Door No 20-241/2, Old State Bank Street, Narasannapeta Village ,Post and Mandal, Srikakulam District, A.P. State pin- 532421, Shall Henceforth I will be called as TANGUDU KRISHNA RAO (New Name) for all purpose.

